జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :260 పేజీలు 8 వెల : 5 మంగళవారం 10 జూన్ 2025




## నేటి షైనింగ్ స్టార్స్.. రేపటి డైమెండ్ స్టార్స్..

సమాజ పురోగతికి విద్య దోహదం..

విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు..

విద్యార్థుల ఆశయ సాధనకు ప్రభుత్వం ఆసరా...


వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.


2లో..

# శరవేగంగా రహదారుల నిర్మాణం

## జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలి

## రహదారుల నిర్మాణపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి:** రాష్ట్రంలో శరవేగంగా రహదారుల నిర్మాణం జరగాలని ఇసెం చంద్రబాబు అన్నారు. జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది 1,040 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జాతీయ రహదారులు, రాష్ట్రంలో రోడ్లపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలని అన్నారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఏ రహదారి నిర్మాణమూ ఆలస్యం కాకూడదని స్పష్టం చేశారు. ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.11,325 కోట్లతో 770 కి.మీ రహదారులు గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్లు- ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు.

రూ.20,067 కోట్ల విలువైన 1,040 కి.మీ. రహదారి పనులు పూర్తి కావాలని సూచించారు. 1,307 కి.మీ పొడవైన అత్యంత రద్దీ కలిగిన 18 రహదారుల డీపీఆర్ రూపొందిం చాలని సమావేశంలో నిర్ణయించారు. మిగిలిన 8,893 కి.మీ.పొడవైన 242 రహదారుల ఫ్రీ విజబిలిటీ- అధ్యయనాన్ని రెండు విడతల్లో చేపట్టాట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం సూచనల మేరకు అదనంగా యలమంచిలి - గాజువాక, గాజులమండ్యం శ్రీసిటీ రహదారుల్ని కూడా పీపీపీ విధానంలో అభివృద్ధి జరుగనుంది.

## అలాంటి చర్చలు దారుణం..

### భారతిరెడ్డి, జగన్ క్షమాపణ చెప్పాలి: వైఎస్ షర్మిల



**అమరావతి మహిళలను కించపరిచేలా సాక్షి ఛానెల్‌లో చర్చలు దారుణమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.**

చిత్తూరు: అమరావతి మహిళలను కించపరిచేలా సాక్షి ఛానెల్‌లో చర్చలు దారుణమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అమరావతి మహిళలకు సాక్షి టీవీ ఛైర్‌పర్సన్ భారతిరెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం ఆమె చిత్తూరులో మీడియాతో మాట్లాడారు. రాజధానికి వ్యతిరేకంగా సాక్షి ఛానల్‌లో మాట్లాడటం అవమానకరమన్నారు. మహిళలను అవమానించడంపై జగన్ క్షమాపణ కోరితే సంతోషిస్తానని తెలిపారు. సాక్షి పత్రిక, ఛానెల్ ప్రజాసమస్యల్ని విస్మరించి వైకాపాకు ప్రచారం చేస్తున్నాయని, ప్రజా సమస్యల్ని విస్మరించిన మీడియా సంస్థగా సాక్షి చరిత్రకెక్కిందంటూ మండిపడ్డారు.


2లో..

# నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణానికి ఆమోదం

సిడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు

సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం

అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ

కమిషన్ ముందు హరీష్ రావు వాంజ్మూలం

ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గురించి జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించగా.. అన్ని ఆనకట్టల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం ఉందని హరీశ్‌రావు తెలిపారు. ఇంజినీర్ల సూచన మేరకే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మార్పు జరిగిందన్నారు. స్థలాల మార్పు గతంలోనూ కొన్ని ప్రాజెక్టుల విషయంలో జరిగిందని గుర్తు చేశారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని విశ్రాంత ఇంజినీర్లు చెప్పారన్న హరీశ్‌రావు.. వారి సూచన మేరకే స్థలం మార్చినట్లు తెలిపారు.



## ఓబుళాపురం మైనింగ్ కేసుపై హైకోర్టు విచారణ

### తదుపరి విచారణ నేటికి వాయిదా

### శ్రీలక్ష్మి పాత్రపైనా నేడు మరోమారు విచారణ

హైదరాబాద్: ఓబుళాపురం మైనింగ్ కేసుపై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో సిబిఐ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దోషులు గాలి జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్, అలీఖాన్ వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. సిబిఐ కోర్టు తీర్పు యాంత్రికంగా ఉందని అందులో పేర్కొన్నారు. బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ పిటిషన్లు దాఖలు చేశారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే సిబిఐ కోర్టు తీర్పు వెలువరించిందని కోర్టుకు వెల్లడించారు. కేసు విచా రణ సందర్భంలో గాలి జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మూడున్నరేళ్ల పాటు- జైలు శిక్ష అనుభవించినట్లు- వారి తరఫు న్యాయవాదులు కోర్టుకు చెప్పారు. నేరాలకు పాల్పడినందుకే సిబిఐ కోర్టు శిక్ష వేసిందని సిబిఐ తరఫు న్యాయవాది వెల్లడించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తదు పరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఓబులాపురం మైనింగ్ కేసులో ఐఎఎస్ అధికారి శ్రీలక్ష్మిపై తెలంగాణ హైకోర్టు మంగళవారం మరోసారి విచారణ చేపట్టనుంది. 2022లో సిబిఐ సమర్పించిన ఆధారాలు సరిపోవని పేర్కొంటూ తెలంగాణ హైకోర్టు శ్రీలక్ష్మిపై ఉన్న అభియోగాలను కొట్టివేసి, ఆమెను కేసు నుంచి డిశ్చా ర్జ్ చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సిబిఐ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీం హైకోర్టు తీర్పును పక్కన పెట్టి, శ్రీలక్ష్మి పాత్రపై మూడు నెలల్లో విచారణ పూర్తి చేయాలని గత మేలో సిబిఐని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, తెలంగాణ హైకోర్టు శ్రీలక్ష్మిపై మరోసారి మంగళవారం విచారణ చేపట్టనుంది. ఈ విచారణలో ఆమె నేర ప్రమేయం ఉందా? లేదా? అని నిర్ధారించి, సరైన ఆధారాలుంటే శిక్ష ఖరారు చేసే అవకాశం ఉంది.


2లో..

## అరచకానికి కేరాఫ్‌గా మారిన బాబు పాలన

జర్నలిస్ట్ కొమ్మినేని అరెస్ట్ అప్రజాస్వామికం

చర్చలో వక్తల అభిప్రాయాలకు యాంకర్‌కు సంబంధం లేదు

వైకాపా అధినేత జగన్ తీవ్ర విమర్శలు


2లో..

### బస్ పాస్‌దారుకుల ఆర్టీసీ షాక్

భారీగా పెరిగిన పాస్ ధరలు


2లో..

### కొత్తగా విధించిన 10శాతం సుంకాన్ని తగ్గించాలి

అమెరికాతో చర్చల సందర్భంగా భారత్ డిమాండ్


2లో..

### ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే

# ఆర్టీసీని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే

సూర్యాపేట: గతబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని పూర్తిగా మూసేయాలని చూసారని, కానీ కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గత పాలకులు ఉంటే ఆర్టీసీ ఎప్పుడో కనుమరుగయ్యేదన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో 45 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..మహాలక్ష్మీ పథకంలో ఆర్టీసీ గట్టెటెక్కిందన్నారు. కాలుష్య రహిత తెలంగాణ లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్టీసీకి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీని వదిలించుకుని ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీని కాపాడే ప్రయత్నం చేస్తుంది. ఓఆర్ఆర్ పరిధిలో 2,800 ఈవీ బస్సులను తీసుకొచ్చాం. రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ బస్సులను దశల వారిగా ప్రవేశపెడతాం. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా నడుపుతున్నాం. దేశంలో విజయవంతంగా నడిపిన రాష్ట్రం లేదు . 182 కోట్ల జీరో ఉచిత టిక్కెట్లు- ఇచ్చాం. 6088 కోట్ల రూపాయలు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి చెల్లించాం. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీని ఆర్ధికంగా పరిపుష్టి చేశాం. లేదంటే ఆర్టీసీకి ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి ఉండేది కాదని అన్నారు భట్టి విక్రమార్క. మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత ప్రయాణంతో కొందరు ఆందోళన చెందారని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలు ఉచిత ప్రయాణం చేసినా ప్రభుత్వం ఆర్టిసికి డబ్బులు చెల్లించిందని అన్నారు. ఆర్టిసిలో ప్రయాణించిన మహిళలకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేసిందని తెలియజేశారు. ఆర్టిసికి ప్రభుత్వం రూ. 6,088 కోట్లు- చెల్లించిందని, ఆర్టిసి బస్సులు పూర్తి సామర్థంతో నడుస్తున్నాయని చెప్పారు. పూర్తి సామర్థంతో నడుస్తున్నందునే ఆర్టిసి నిలదొక్కుకుందని పేర్కొన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆర్టిసిని ఆధునీకరిస్తున్నామని, ప్రజా ప్రభుత్వం చొరవతోనే ఆర్టిసి లాభాల బాటతో నడుస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లేకపోతే ఆర్టిసి సంస్థ ఉండేది కాదని, హైదరాబాద్ ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఒఆర్ఆర్ లోపల 2,800 బ్యాటరీ బస్సులు తీసుకు వచ్చాం అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి , సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ , ఎస్పీ నరసింహ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. బస్సులు ప్రారంభించిన తర్వాత బస్సులో మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రయాణించారు.

## బస్ పాస్‌దారుకుల ఆర్టీసీ షాక్

**హైదరాబాద్:** ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్ఆర్టీసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ ప్రజలతోపాటు- స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ.1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ.1,300 ఉండగా.. ఆ ధరను రూ.1,600కు పెంచింది. ఇక మెట్రో డీలక్స్ పాస్ రూ.1,450 ఉండగా.. ఆ ధరను రూ.1,800కు పెంచింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్ పాస్ ధరలనూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచే అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈ ఛార్జీల పెంపుతో నగరవాసులపై అదనపు భారం పడనుంది. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం అమలుతో ఆర్టీసీ తీవ్ర నష్టాల బాటలో నడుస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. మరోవైపు తమ జీతభత్యాలు పెంచాలంటూ ఆర్టీసీ కార్మికులు గత నెలలో సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విదితమే. అయితే ఆర్టీసీ కార్మిక నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. దీంతో ఈ సమ్మెను ఆర్టీసీ కార్మికులు తాత్కాలికంగా వాయిదా వేశారు.ఇక అదే సమయంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపుపై సీఎం రేవంత్ రెడ్డి ఓ కార్యక్రమం వేదికగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ఆ అప్పులకు వడ్డీలు చెల్లించడంతోనే తమ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో కొంత భాగం వెళ్లిపోతుంద న్నారు. అలాంటి వేళ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే.. పరిస్థితి మరింత కష్టంగా మారుతోందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సమ్మెపై పునరాలోచన చేసుకోవాలంటూ ఆర్టీసీ కార్మిక నేతలకు సూచించారు. అలాంటి వేళ.. ప్రభుత్వంతో జరిగిన సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చిన ఆర్టీసీ కార్మిక నేతలు ఈ సమ్మెను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

# అరచకానికి కేరాఫ్‌గా మారిన బాబు పాలన

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందని వైకాపా అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయని తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారని పేర్కొన్నారు.రాజధాని అమరావతిలోని మహిళలను కించపరిచిన నేపథ్యంలో సాక్షి ఉద్యోగి, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస రావు అరెస్ట్ చేయడంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తన ఎక్స్ వేదికగా స్పందించారు. ఏడాది కాలంగా చంద్రబాబు గారు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా.. ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబుగారు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారని తెలిపారు. తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుని అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారని మండిపడ్డారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం అని వైఎస్ జగన్ సందేహం వ్యక్తం చేశారు. సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతూ ఉంటారని గుర్తు చేశారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్టులు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా?.. అవి ఇప్పటికీ కొనసాగడం లేదా? అని ప్రశ్నించారు. ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని ఒక పథకం ప్రకారం లేని వాటిని ఆపాదిస్తూ, టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమ్మినేనిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారి కాదన్నారు. గతంలోనే ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టాడని చెప్పుకొచ్చారు. ఇప్పుడు కూడా తనకు మద్దతుగా లేవన్న కారణంతో ఆయా ఛానళ్లను నియంత్రిస్తూ కక్ష సాధిస్తున్నారని చెప్పుకొచ్చారు. కొమ్మినేని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ప్రజలు మీకు ఇచ్చిన అధికారం ఐదేళ్లే.. అందులో ఏడాది గడిచిపోయిందన్నారు. మిగిలిన నాలుగేళ్ల తర్వాత మీరు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా
సమాధానం చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుపెట్టుకోండంటూ సీఎం చంద్రబాబుకు హితవు పలికారు.

# ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

**హైదరాబాద్:** మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిందని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగి పోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు. జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు అన్నారు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు? ఆడియోలు ఎవరికి పంపారు? ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు అన్న విషయాలు బయటకు రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క అవినీతి కేసు విచారణ ముందుకు సాగలేదు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు...నాతోపాటు- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు ట్యాప్ చేసిన ఘనుడు. ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనమైనయ్. ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయ్. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు.. ఆయన వల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారు
ఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్న బండి సంజయ్.. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు.. ఆ ఆడియోలను



అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? అన్నవి బహిర్గతం కావాలని బండి సంజయ్ అన్నారు. కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని..18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో కూడా విచారణ ముందుకు సాగలేదని బండి విమర్శించారు. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలని, ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ అభిప్రాయ పడ్డారు. ఇలా ఉండగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు టాప్ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్ రావు వ్యవహారం అనేక మలుపులు
తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌కు అండగా ఉన్నారంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి చాలా కాలం అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు సుప్రీం ఆదేశాలతో హైదరాబాద్ వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా, 2018 నుంచే తెలంగాణలో అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే.. ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఎస్ఐబీలో ఉన్న ఇతర ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చాని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని కూడా విమర్శలు వచ్చాయి.

# నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

**హైదరాబాద్:** మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్ల తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ కమిటీ- ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు



ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ- అయ్యారు. వ్యాప్కాన్స్ సంస్త నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, కార్పొరేషన్ ఏర్పాటు- కేబినెట్ అనుమతులపై హరీష్‌రావును కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు
మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి.. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని..ఈ క్రమంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు- చెప్పానన్నారు. కేసీఆర్ స్వయంగా ముంబై వెళ్లి అడిగినా ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పినట్లు హరీష్‌రావు తెలిపారు. ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేంద్రప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్లు మహారాష్ట్ర, దిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమయ్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్‌కు ఇచ్చాం అని హరీశ్‌రావు అన్నారు.

## స్టాక్ మార్కెట్లలో వరుసగా నాలుగో రోజు ర్యాలీ

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుసగా నాలుగో రోజు ర్యాలీ కొనసాగింది. ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ నిర్ణయం తర్వాత మార్కెట్లు పుంజుకున్నాయి. సీఆర్ఆర్ తగ్గింపు తదితర నిర్ణయాలు మార్కెట్‌లో పెట్టుబడిదారులను ఆకర్షించాయి. ఈ క్రమంలో వారంలోని తొలిరోజైన సోమవారం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే 30-షేర్ల బీఎస్ఈ సెన్సెక్స్ 82,574.55 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,369.24 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 82,669.00 పాయింట్లకు పెరిగింది. చివరకు 256.22 పాయింట్లు పెరిగి 82,445.21 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 100.15 పాయింట్లు- పెరిగి.. 25,103.20 పాయింట్ల వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,667 షేర్లు లాభపడగా.. 1,374 షేర్లు పనతమయ్యాయి. రియల్టీ మినహా అన్ని ఇతర రంగాల సూచీలు ఐటీ-, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, పీఎస్‌యూ బ్యాంక్ ఒక్కొక్కటి ఒకశాతం వరకు పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు జంప్ చేశాయి. బజాజ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, జియో ఫైనాన్షియల్, -టె-ంట్ నిఫ్టీలో ప్రధాన లాభాలను ఆర్జించగా, ఐసీఐసీఐ బ్యాంక్, -టైటాన్ కంపెనీ, ఎం అండ్ ఎం, అదానీ పోర్ట్స్, ఎటర్నల్ నష్టపోయాయి.
బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ మునుపటి సెషన్‌లో రూ.451.13 లక్షల కోట్ల నుంచి రూ.455.11 లక్షల కోట్లకు పెరగడంతో పెట్టుబడిదారుల సంపద రూ.3.9 లక్షల కోట్ల లక్షల కోట్లకు పెరిగింది. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ రికార్డు స్థాయిలో కొనసాగింది. ఇండెక్స్ 57,049.50కి చేరుకుని 0.5 శాతం లాభపడింది. గోద్రేజ్ ఇండస్ట్రీస్, మణప్పురం ఫైనాన్స్, ఎంసీఎక్స్ ఇండియా, హ్యుందాయ్ మోటార్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ముత్తూట్ ఫైనాన్స్, లారస్ ల్యాబ్స్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, నువామా వెల్త్, హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ, బజాజ్ ఫైనాన్స్, ఆస్ట్రాజెనెకా ఫార్మా, ఎస్‌బీఐ కార్డ్స్, సిటీ- యూనియన్ బ్యాంక్, నిప్పాన్ లైఫ్, ఎల్‌టీ- ఫైనాన్స్, అనుపమ్ రసాయనన్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, ఎస్ఆర్ఎఫ్ సహా 170 కంటే ఎక్కువ స్టాక్స్ బీఎస్ఈలో 52 వారాల గరిష్టాన్ని తాకాయి.

## కొత్తగా విధించిన 10శాతం సుంకాన్ని తగ్గించాలి

### అమెరికాతో చర్చల సందర్భంగా భారత్ డిమాండ్

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాల దిగుమతులపై 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ విధించాడు.. ఈ నేపథ్యంలో జులై 9వ తేదీ నాటికి ఈ పన్నులు అమలులోకి వస్తాని ఏప్రిల్ 2వ తేదీన యూఎస్ ప్రెసిడెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ- వాషింగ్టన్ మధ్య వాణిజ్య ఒప్పందం కొనసాగుతుంది. జూన్ 4వ తేదీన అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీకి చేరుకుంది. ఒప్పందాల అంశంపై రెండు దేశాల మధ్య
ఐదోసారి ముఖాముఖి చర్చలు జరిగాయి. ఇక, ఈ సందర్భంగా అమెరికా కొత్తగా విధించిన 10 శాతం బేస్‌లైన్ సుంకాన్ని తొలగించడమే కాకుండా.. జూలై 9 నుంచి ప్రతిపాదిత 16 శాతం అదనపు సుంకాన్ని కూడా అమలు చేయకూడదని భారత్ డిమాండ్ చేసింది. అమెరికా ఈ సుంకాలను తొలగించకపోతే, అమెరికన్ వస్తువులపై ప్రతీకార సుంకాలను కొనసాగించే హక్కు కూడా తమకు ఉంటు-ందని ఈ సమావేశంలో భారత ప్రతినిధులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ఉంచారు. అలాగే, జూన్ 10వ తేదీన కూడా ఢిల్లీలో మరోసారి భారత ప్రతినిధులతో ఈ బృందం సమావేశం కానుంది. కాగా, ఇరు దేశాల మధ్య ఒప్పందాలపై ఒక సీనియర్ అధికారి మాట్లాడుతూ.. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఏదైనా ఒప్పందం సమతుల్యంగా, ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలి అని సూచించారు. అమెరికా కూడా ప్రతిస్పందిస్తే, యూఎస్ వస్తువులకు తన మార్కెట్‌ను మరింతగా తెరవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ సూచించింది.. మా వాణిజ్యం పోటీ-తత్వం కాదు, పరిపూరకమైందని సదరు అధికారి తెలిపారు.

# స్కూళ్లు తెరిచే వేళ...నిర్లక్ష్యం వీడాలి!

మరో రెండు రోజుల్లో పాఠశాలలు తెరవబోతున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ఎప్పటి లాగేనే ఇప్పటికే ఫిజులు వసేలు చేసేసుకున్నాయి.
లక్షల్లో ఫీజలలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. తల్లిదండ్రులు ఆందోలనలు గాలిలో కలిసి పోయాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాలకుల ప్రైవేట్ ఫీజుల దోపిడీని కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా.. ఆచరణలో మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా విద్యారంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తుతున్నా పట్టించుకోవడం లేదు. ఫీజుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్కలేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రభుత్వాలు మారి రేవంత్ రెడ్డి, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో టెన్త్ మూల్యాంకనంలో అనేక అవకతవకలు బయటపడ్డాయి. దీనిని బయటకు పెద్దగా పొక్కకుండా మేనేజ్ చేశారు. ఇలా విద్ఆయరంగంలో అవతకవలు మొదలు, ఫీజుల మోత, సౌకర్యాల విషయంలో ప్రభుత్వాలు పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇకపోతే పరీక్షల్లో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై హైదరాబాద్‌లో ఏటా తల్లిదండ్రులు ఆందోళన చేసిన ఫలితం కానరాలేదు. ఏటా ఇది జరుగుతూనే ఉంది. అయినా ఫీజుల దోపిడీ పెరగుతోందే తప్ప ఆగడం లేదు. లెక్కాపత్రం లేకుండా వసూలు చేస్తున్న మొత్తాలతో మధ్యతరగతి ప్రజలు కుదేలవు తున్నారు. నిజానికి తెలంగాణలో కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తానని ఆనటి సిఎం కెసిఆర్ పలుమార్లు ప్రకటించారు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యా విధానంలో చదవాలన్న ఆకాంక్షను ప్రకటించారు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇలా కబుర్లు చెప్పి,ప్రజలను నమమించి బురిడీ కొట్టించారు. నిజానికి కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు.

# నేటి షైనింగ్ స్టార్స్..రేపటి డైమెండ్ స్టార్స్..

**విజయవాడ:** పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన నేటి షైనింగ్ స్టార్స్..రేపటి డైమెండ్ స్టార్స్‌గా ఎదగాలని సమాజ పురోగతికి విద్య ఎంతో దోహదపడుతుందని, విద్యార్థుల ఆశయ సాధనకు ప్రభుత్వం ఆసరా ఉంటుందని, ఉపాధ్యాయులు మార్గదర్శకులై విద్యార్థుల కలల సాకారానికి కృషి చేయాలని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.పదవ తరగతి ఇంటర్ మీడియేట్ -2025 పరీక్ష ఫలితాలలో అసాధారణ ప్రతిభ కనపరచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించేందుకు నిర్వహించిన షైనింగ్ స్టార్స్ అవార్డుల కార్యక్రమం సోమవారం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరైన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావ్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, మున్సిపల్ కమీషనర్ హెచ్‌యం ధ్యాన చంద్ర లు పాల్గొని విద్యార్థులకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న పథకాలతో విద్యార్థులకు చదువుపట్ల మరింత ఉత్సాహం ఆసక్తిని కలిగించే విధంగా అనేక పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. ముఖ్యంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బోజన పథకం, డా. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర వంటి పథకాలు ఉన్నాయన్నారు. రాష్ట్రాన్ని క్వాంటమ్ ర్యాలీగా కొత్త కొత్త ఆవిష్కరణలతో కేంద్రంగా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కేంద్రం నుండి డిజిటల్ ఇండియా, మేకింగ్ ఇండియా వంటి కార్యక్రమాలతో సహకారం అందిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) కేంద్రంగా చేయాలని 500లకు పైగా స్టార్టప్‌లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వాలు పాఠశాల, కళాశాల విద్యను నిర్వీర్యం చేశాయన్నారు. కొత్త కొత్త పథకాలతో విద్యార్థులకు చదువు పట్ల మరింత ఉత్సాహం, ఆసక్తిని కలిగించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లు వినూత్న పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు ఇదే ప్రతిభను కొనసాగిస్తూ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు. ఐఏఎస్‌లను స్పూర్తిగా తీసుకుని పాలసీ మేకింగ్‌లో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కలల సాకారమైన స్వర్ణాంధ్ర -2047, వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా మన దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందే కల సాకారంలో భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థులు అన్ని విషయాలలోను అవగాహన కల్పించుకుని సమాజ వికాసానికి పాటుపడాలన్నారు.




# భూమా అఖిలప్రియకు అస్వస్థత:

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

డబ్ల్యూ- గోవిందిన్నెలో మూల పెద్దమ్మ దేవరలో స్పృహతప్పి పడిపోయిన ఎమ్మెల్యే అఖిలప్రియ:దొర్నిపాడు మండలం :- గోవిందిన్నెలో ఓ జాతరకు వెళ్లి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అఖిలప్రియ :ఉపవాస దీక్షలో ఉండడంతోనే స్పృహతప్పి పడిపోయినట్లు సమాచారం:ప్రస్తుతం ఆళ్లగడ్డ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న అఖిలప్రియ:

# సూర్యాపేట బస్ స్టేషన్ వద్ద ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన

**డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభం అనంతరం బస్సులో ప్రయాణం చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు పద్మావతి రెడ్డి, మందుల శామ్యూల్,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వ్యవసాయ కమిషన్ సభ్యులు వెంకన్న, ఇతర ముఖ్య నేతలు అధికారులు.
మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.
చుట్టు ముట్టు సూర్యాపేట నట్ట నడుమ నల్లగొండ అని సూర్యాపేట కు ఉన్న ఖ్యాతిని గుర్తించి సూర్యాపేట కు 79 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించడం జరిగింది.
45 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించుకోవడం జరుగుతుంది
రాబోయే కాలంలో మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల సౌకర్యాలు దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం,ఆర్టీసీ సంస్థ పరిరక్షణ మూడు నినాదాలతో ముందుకు పోతుంది.
గతంలో నష్టాలబాట పట్టి గత 10 సంవత్సరాల్లో ఒక్క బస్సు కొనుగోలు చేయక, ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయని పరిస్థితి ఉండేది,
ఇప్పుడు వేలాది నూతన బస్సుల కొనుగోలు వేలాది ఉద్యోగాల నియామకాలు చేపడుతున్నామని అక్క చెల్లెళ్ల ఆశీర్వాదం ప్రభుత్వ నిర్ణయం మహా లక్ష్మి పథకం ద్వారానే సాధ్యం అవుతుంది.
ఇప్పటి వరకు 182 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ లో ఉచితంగా ప్రయాణం చేశారు దాదాపు 6200 కోట్ల రూపాయలు వాళ్ళు అదా చేసుకున్నారు.
మహిళలు హాస్పిటల్, గుడి కి ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు
దేవాలయాల దగ్గర రద్దీ కనిపిస్తుంది అంటే ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం ఇవ్వడమే.
నెలకు 330 కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం ఇస్తుంది
పిఎఫ్, సిసిఎస్ బకాయిలు ప్రభుత్వం చెల్లిస్తుంది.
ఆర్టీసీ లాభాల బాటలో తీసుకుపోతుంది అంటే రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే
ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం చేస్తున్నాం.
వారి సమస్యలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి కార్మికుల సంక్షేమం వారి సేవలు గుర్తిస్తూనే ఆర్టీసీ సంస్థ పరిరక్షిస్తూ ముందుకు పోతున్నాం.
45 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభిస్తున్నాం ఇవి సూర్యాపేట నుండి హైదరాబాద్, ఖమ్మం, హనుమకొండ తదితర ప్రాంతాల్లో ప్రయాణం చేస్తాయి
నల్గొండ కేంద్రంలో కూడా ఈవి బస్సులు ప్రారంభం చేసుకుంటున్నాం.
హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ లలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించాం.
ఆర్టీసీ అంటే ప్రజలది ప్రభుత్వంది దీనిని పరిరక్షించుకోవాలి
ఎక్కడ గ్రామాల్లో చూసినా బస్సులు కావాలని అడుగుతున్నారు శాసన సభ్యులు బస్సులు అడుగుతున్నారు.

# ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా ర్యాలీ

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూన్ 09**



: యోగాంధ్ర 2025 మాసోత్సవములలో భాగముగా సోమవారం పిడుగురాళ్ల పట్టణంలో ని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ కే. మేఘమాల ఆధ్వర్యంలో యోగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. పిడుగురాళ్ల పట్టణంలోని 4, 7, 8 సచివాలయాల పరిధిలో యోగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. యోగా యొక్క ఆవశ్యకత, వాటి ఉపయోగాలు, మొదలగు విషయాల గురించి ఈ ర్యాలీలో డాక్టర్ మేఘమాల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ సిబ్బంది డి. బాబు, సచివాలయాల అడ్మిన్లు పి. వీరాంజనేయులు, వినయ్ కుమార్, రామకృష్ణ, ఆయా సచివాలయాల సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మార్కెట్ యార్డ్

## చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారం

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



**ఎమ్మెల్యే బి వి జగనేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో క్షుణ్ణంగా పరిశీలించి, అందరి అభిప్రాయాల మేరకే చైర్మన్ పదవి కల్పించాం ప్రతి వర్గానికి చైతన్యం తెచ్చిన పార్టీ టిడిపినూతన పాలకవర్గం యార్డ్ అభివృద్ధికి తోడ్పడాలి : ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి కర్నూలు పార్లమెంట్లో బీసీలకు పైకి తెచ్చింది బీవీ మోహన్ రెడ్డి :- తిక్కా రెడ్డి బీవీ కుటుంబాన్ని బీసీలు రుణపడి ఉంటారు :- రాఘవేంద్ర రెడ్డిబి గత వైసిపి ప్రభుత్వం బీసీలకు చిన్న చూపు చూసింది :- కప్పట్రాల బొజ్జమ్మ టీడీపీలో కురుబలకు ప్రత్యేక గుర్తింపుని ఇచ్చింది :- కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలకవర్గం**

. ఎమ్మిగనూరు పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం అట్టహాసంగా జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నూతన చైర్మన్ కురువ మల్లయ్య, వైస్ చైర్మన్ వాల్మీకి ఆంజనేయులతో పాటు డైరెక్టర్లను మార్కెట్ యార్డ్ సెక్రెటరీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎవరు ఎంత పని చేశారో అవన్నీ గుర్తు పెట్టుకొని అందరి అభిప్రాయం అందరికీ పదవులు ఇస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా అనేక పదవులు రాబోతున్నాయని స్పష్టం చేశారు. బీసీలకు బివి మోహన్ రెడ్డి కుటుంబం ఎల్లప్పుడూ అగ్రస్థానంలో నిలబెడుతుందని స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో చూసిన ఈ మార్కెట్ అన్ని విధాల అభివృద్ధి చేయాలని ఆదేశించారని. ఈ నూతన పాలకవర్గంలో అన్ని కులాలకు స్థానం కల్పించడం జరిగిందన్నారు. ఈ మార్కెట్ యార్డ్ కు ఎంతో చరిత్ర కలిగి ఉందని నూతన పాలకవర్గం అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకుల అభిప్రాయాల మేరకే మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని కల్పించడం జరిగింది తెలిపారు.

**బీసీలకు పైకి తెచ్చింది బీవీ మోహన్ రెడ్డి.**

కర్నూల్ పార్లమెంట్ పరిధిలో బీసీలకు మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి పైకి తీసుకొచ్చారని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు పెద్దపెద్ద వేశారని, టీడీపీలో అందరికీ పదవులు సొంతం అని ఎమ్మెల్యే బీవీ నిరూపించారన్నారు. ఆదోని మార్కెట్ తర్వాత ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ గా పేరు గాంచింది. చైర్మన్ మల్లయ్య రైతు గా ఉన్నారు. వ్యాపారస్తులు బాగుంటే రైతులు బాగుంటారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి వర్షాలు పడుతూనే ఉన్నాయి.. వైసీపీ వాళ్లు వర్షాలు రావని చేపిన వాళ్లు ఏమి అంటారుని ప్రశ్నించారు. మాజీ సీఎం జగన్ హయాంలో ఎవరి ఆస్తి ఎక్కడో తెలియని పరిస్థితి. సీబీన్ హయాంలో భద్రత ఉందన్నారు. జగన్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. కేవలం బటన్ నొక్కడం తప్ప.. ఏమి చేయలేదు. చంద్రబాబును గౌరవించి రాష్ట్రాన్ని పెట్టుబడులు పెడుతున్నారు. బీవీ టెక్స్ టైల్ మూలాన పడిన తీసుకొచ్చారు. గుండ్రవుల ప్రాజెక్టు పూర్తి అయితే రైతులకు ఇబ్బందులు ఉండవు. మోహన్ రెడ్డి ప్రతి వీధిని అభివృద్ధి చేశారు. టీడీపీలో పని చేసిన వారికి పదవులు ఖచ్చితంగా ఇచ్చి న్యాయం చేస్తుంది. బీవీని నమ్ముకున్న వారిని న్యాయం చేస్తారని పేర్కొన్నారు.

**గత వైసిపి ప్రభుత్వం బీసీలకు చిన్నచూపు చూసింది :- కప్పట్రాళ్ల బుజ్జమ్మ**

బీసీలకు సీఎం చంద్రబాబు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. ఎంపీ, ఎమ్మెల్యే, కార్పొరేషన్ చైర్మన్, చేశారు. గత వైసీపీ ప్రభుత్వం బీసీలకు చిన్న చూపు చూసిందన్నారు. ఎమ్మిగనూరు ప్రజలతో మా నాన్నకు ఎంతో సన్నిహితం ఉంది. తాను ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు.

**బీవీ కుటుంబాన్ని బీసీలు రుణపడి ఉంటారు**

మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి బివి కుటుంబాన్ని ఎల్లప్పుడు రుణపడి ఉంటారని, బీవీ అంటే బీసీ అని మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బీవీ మోహన్ రెడ్డి మా నాన్నతో రాజకీయాలు చేశారు. బీవీ మోహన్ రెడ్డి కు రెట్టింపు ఎమ్మెల్యే బీవీ చేస్తున్నారు. బీవీ మోహన్ రెడ్డి మాదిరిగా బీసీలు బీవీని గెలిపిస్తారు రుణం తీర్చుకుంటారు ఆయనకు తోడు ఉండాలన్నారు.

**కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు పెద్దపీట**

జనసేన ఇంచార్జి రేఖ గౌడ్
కూటమి ప్రభుత్వంలో అన్ని పదవుల్లో అన్ని వర్గాలకు పెద్ద పీట వేస్తున్నారని ఇందుకు నిదర్శనం ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ నూతన పాలక వర్గం అని జనసేన ఇంచార్జి రేఖ గౌడ్ పేర్కొన్నారు.

# పూర్ణచంద్రరావు సహకారంతో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం

**అమరావతి,జూన్ 9**



గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉండకూడదని ప్రతి నెల గర్భిణీ స్త్రీలకు బలమైన పౌష్టికాహారం స్వచ్ఛంద సంస్థ వారువారు పంపిణీ చేయడం అభినందనీయమని అమరావతి సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎం ఏ రి బాబు అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో పెదకూరపాడు మండలం బుచ్చియ్యపాలెం గ్రామ మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు సహకారంతో సోమవారం గర్భిణీ స్త్రీలు స్కానింగ్ కు,వివిధ పరీక్షల నిమిత్తం వచ్చిన మహిళలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.ఈసందర్భంగా తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఇంటి వద్ద కూడా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, వివిధ గ్రామాల నుండి వచ్చే గర్భిణీ స్త్రీలు ఆకలితో ఇబ్బందులు పడకుండా ఉండాలనే మంచి ఉద్దేశంతో పౌష్టికాహారాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన పూర్ణచంద్రరావు అభినందనీయులనీ అన్నారు.గర్భిణీ స్త్రీలు డాక్టర్ల సూచనలను పాటిస్తే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిచ్చే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు,జన చైతన్య సమితి ప్రతినిధులు గంజిమాల విజయ్ బాబు, బెజ్జం నాగేశ్వరరావు, సమాచారం సిబ్బంది మేకల శ్రీనివాసరావు,షేక్ శంషుద్దీన్, ఎడ్లూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.జన చైతన్య సమితి నిర్వాహకులు గర్భిణీస్త్రీలకు పెరుగన్నం, కోడిగుడ్లు,డ్రైఫ్రూట్స్ లడ్డులు,అరటి పళ్ళు,శనగ విత్తనాల లడ్డులు పంపిణీ చేశారు.

# ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని అరెస్ట్

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూన్ 09**



: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడిచి సూపర్ సిక్స్ పథకాలు వైఫల్యం చెందగా దానికి నిరసనగా వైసీపీ తలపెట్టిన వెన్నుపోటు దినం రాష్ట్రం అంతటా విజయవంతం కావడంతో దాన్ని కప్పి పుచ్చుకోవడానికి సాక్షి ఛానల్ సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ను అక్రమ అరెస్ట్ చేశారని వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం విడుదల చేసిన వీడియో ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ లో కొమ్మినేని అక్రమ అరెస్టును వైసీపీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇటీవల జరిగిన ఒక డిబేట్ కార్యక్రమంలో కృష్ణంరాజు అమరావతిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆ రోజే వైసిపి, సాక్షి ఛానల్ తరపున ఖండించామని గుర్తు చేశారు. ఎవరో ఒక వ్యక్తి చేసిన విమర్శలతో జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు పై అధికార పార్టీ ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దుర్మార్గమన్నారు. గత ఏడాది కాలంగా జరిగిన ప్రభుత్వ వైఫల్యాలు కప్పిపుచ్చుకోవడానికి అందుకు నిరసనగా వైసీపీ తలపెట్టిన వెన్నుపోటు దినం సక్సెస్ అయిన నేపథ్యంలో దాన్ని డైవర్ట్ చేయడానికే శ్రీనివాసరావు మీద తప్పుడు కేసులు బనాయించారని విమర్శించారు. నేటికైనా కూటమి ప్రభుత్వం ఇలాంటి చర్యలను మానుకుని అభివృద్ధిపై దృష్టి సారించాలని డాక్టర్ అశోక్ కుమార్ హితవు పలికారు.



# పత్తికొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా తుగ్గలి రంగ శాలివాహన్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



పత్తికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన డైరెక్టర్ గా తుగ్గలి గ్రామానికి చెందిన రంగ శాలివాహన్ ఎన్నికయ్యారు. సోమవారం రోజున ఎమ్మెల్యే కే.ఈ శ్యాం బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పత్తికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గ కమిటీలో తుగ్గలి రంగాకు చోటు దక్కింది. ఈ సందర్భంగా రంగ శాలివాహన్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యులు కేఈ శాంబాబుకు మరియు టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్రకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.పాలకవర్గం నందు యువతకు చోటు కల్పించినందుకు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అభివృద్ధి కొరకు మరియు పత్తికొండ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

**రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసిన టిడిపి నాయకులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల వ్యాప్తంగా అన్ని రైతు సేవ కేంద్రాల యందు సబ్సిడీ వేరుశనగ విత్తనాలను గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు అధికారులు సోమవారం రోజున రైతులకు పంపిణీ చేశారు.సోమవారం రోజున చెన్నంపల్లి రైతు సేవ కేంద్రం నందు రాష్ట్ర గిరిజన సలహామండలి సభ్యులు వెంకటపతి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, గ్రామ టిడిపి నాయకులు మా భాష రాజేంద్ర గౌడ్ లక్ష్మీనారాయణ లు వ్యవసాయ అధికారులతో కలిసి రైతులకు సబ్సిడీ వేరుశన విత్తనాలను పంపిణీ చేశారు. అదేవిధంగా రాంపల్లి గ్రామం నందు మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలను పంపిణీ అదేవిధంగా పెండేకల్ గ్రామం నందు సర్పంచ్ లీలావతి,ఎంపీటీసీ పెద్ద రంగన్న, మాజీ సర్పంచ్ బర్మా వీరేష్ లు రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. అదేవిధంగా రామకొండ రైతు సేవ కేంద్రం నందు మాజీ సర్పంచ్ మసాలా శీను,డాక్టర్ చంద్ర,ఐటిడిపి నాయకులు నాగరాజు తదితరులు రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కొరకే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని వారు తెలియజేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందని వారు తెలియజేశారు. రైతుల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులు పండించే పంటలకు మద్దతు ధర కల్పించారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్

# డా: వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు మంత్రి పదవి బి.సి.ఎఫ్ హర్షం

**ఉదయం న్యూస్ వనపర్తి.**



: జూన్ 9బీ వనపర్తి : డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినందున వెనుకబడిన కులాల సమాఖ్య బీసీ ఫెడరేషన్ ( BCF ) ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బాణాసంచా పేల్చి ఘనంగా ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బి సి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి డాక్టర్ వాకిడి శ్రీహరి ముదిరాజ్ కు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో మంత్రి పదవి ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అదేవిధంగా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జనాభా దామాషా ప్రకారం బీసీలకు సీట్లను కేటాయించాలని అదే పద్ధతిలో మిగతా రాజకీయ పార్టీలన్నీ కూడా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి జనాభా దామాషా ప్రకారం సీట్లను కేటాయించి బీసీల పట్ల నిజాయితీలు నిరూపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గౌ సోనియా గాంధీ రాహుల్ గాంధీలకు మరియు గౌ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు . మిగతా పార్టీలు కూడా అదే విధంగా తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సూచించారు . వెంటనే బీసీల కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం పార్లమెంట్లో బిల్లు పెట్టి ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు అమలు చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని అన్ని ప్రతిపక్ష పార్టీలను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు కే వెంకటేశ్వర్లు అమడబాకుల రామన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ, ఏర్పుల తిరుపతి యాదవ్ , పి తిరుపతయ్య యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి , జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్ బాబు , జిల్లా కార్యదర్శి బొల్లెద్దుల కృష్ణయ్య ,%SCF% రాష్ట్ర కార్యదర్శి బహుజన రమేష్ ,%BCF% పెబ్బేరు మండల ప్రధాన కార్యదర్శి బోయ శివకుమార్ నాయుడు, %BCF% కార్మిక విభాగం వనపర్తి పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి మన్నెం , పెద్దిరాజు , ధన్వాడ వెంకటేష్ ముదిరాజ్ , రొయ్యల శివన్న , జానంపేట బాలయ్య , బోలె మోని అంజి తదితరులు పాల్గొన్నారు

# కారుణ్య నియామకాల్లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగ పత్రం అందజేత!

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కారుణ్య నియామకాల్లో భాగంగా 1 సంవత్సరం క్రితం అనారోగ్యంతో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, కుమారుడైన కె. వినోద్ కు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కారుణ్య నియామకాల్లో భాగంగా 1 సంవత్సరం క్రితం అనారోగ్యంతో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, కుమారుడు కె. వినోద్ కు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలకు విడతలవారీగా కారుణ్య నియామకాలలో ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. నీతి నిజాయితీగా ఉద్యోగాలు చేస్తూ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏఓ యాదమ్మ, సూపరింటెండెంట్ ఫయాజుద్దీన్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాలువలపై దుకాణాల అక్రమ నిర్మాణాలను తొలగించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తాలో మున్సిపల్ మురుగు కాలువలపై అక్రమంగా అక్రమించి నిర్మించిన దుకాణాలను వెంటనే కూల్చివేయాలని టాపిక్ సమస్యను పరిష్కరించాలని ఫుట్పాత్ ఏర్పాటు చేసి కాలినడకన వెళ్లే వాళ్లకు సౌకర్యం కల్పించాలని , దీనివల్ల ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది యాక్సిడెంట్లు కూడా తగ్గుతాయి మరియు ఈ ప్రాంతంలో హాస్పిటల్స్ ఉండటం వల్ల అనారోగ్యంగా వచ్చినటువంటి రోగులకు ట్రాఫిక్ లో ఇరుక్కుపోవడం వల్ల తీవ్ర అసౌకర్యంగా ఉన్నది ఒక్కొక్కసారి తీవ్ర అనారోగ్యంగా ఎమర్జెన్సీలో ఉన్నటువంటి పేషెంట్లు జిల్లా ఆస్పత్రికి వెళ్లాలన్నా లేదా హైదరాబాదుకు వెళ్లాలన్న కర్నూలుకు వెళ్లాలన్న ఈ రోడ్డు గుండాన్ని పోవాల్సి వచ్చినప్పుడు పేషెంట్లు ఒక్కొక్కసారి మధ్యలోనే చనిపోయేటువంటి దుస్థితి ఏర్పడుతుంది కాబట్టి భవిష్యత్ తరాలకు గాని ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలంటే వెంటనే ఈ షాపులను కుల్చివేసి మున్సిపల్ చట్టాలు ఇచ్చే చర్య తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో బీసీ ఫెడరేషన్ బృందం కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ వెంటనే విచారణ చేపడతామని సదరు స్థలాన్ని పరిశీలిస్తామని తప్పు చేసిన వారిపై తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించిన ఎలాంటి చర్య ఇప్పటివరకు తీసుకోలేదు కాబట్టి కలెక్టర్ చొరవ తీసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం ఈ అంశంపై పత్రికా విలేకరులు సమావేశంలో చెన్న రాములు మాట్లాడుతూ పై విషయాలన్నీ కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి సి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు కే వెంకటేశ్వర్లు అమడబాకుల రామన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ ఏర్పుల తిరుపతి యాదవ్ బీసీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి తిరుపతయ్య యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్ బాబు కొత్తకోట మండలం కార్యదర్శి దేవేందర్ గౌడ్ , బి సి ఎఫ్ వనపర్తి పట్టణ కార్మిక విభాగం అధ్యక్షులు బొడ్డుపల్లి మన్నెం వనపర్తి పట్టణ అభివృద్ధి సంఘం నాయకులు పుట్టపాకుల బాలు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ బాధ్యతలు స్వీకరించారు

**ఉదయం న్యూస్) అమరావతి:-(09-06-2025)**



అనంతపురంకు చెందిన టీడీపీ నాయకుడు వెంకట శివుడు యాదవ్ ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ మండలి వైస్ చైర్మన్‌గా నియమితులై సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర కార్మిక సంక్షేమ మండలి కార్యాలయంలో జరిగింది. పదవి స్వీకరణ అనంతరం ఆయన కార్మిక శాఖ సెక్రటరీ మరియు కమిషనర్ ఎం.వి. శేషగిరి బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకట శివుడు మాట్లాడుతూ... కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తానని, 1987లో రూపొందిన కార్మిక సంక్షేమ నిధి చట్టం ప్రకారం పరిధిలోకి వచ్చే కార్మికుల సంక్షేమం కోసం తనవంతు సేవలందిస్తానని తెలిపారు. తనకు ఈ పదవి లభించడం వెనుక తెలుగుదేశం పార్టీ నేతలు చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ ప్రోత్సాహమే కారణమని పేర్కొన్నారు. తెలుగుదేశం మరోసారి బీసీల పార్టీ అని ఈ నియామకం స్పష్టంగా చాటిందని వ్యాఖ్యానించారు. పార్టీ ఇచ్చిన ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని, జీవితాంతం పార్టీకి అండగా ఉంటానని ఆయన తెలిపారు. తనకు రాష్ట్ర స్థాయి పదవి ఇవ్వడంపై పార్టీ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షేమ కమిషనర్ ఎ. గణేషన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ షేక్ అహమ్మద్ అలీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా కేంద్రంలో నూతన వధూవరులను ఆశీర్వదించి,నూతన స్కూల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి పట్టణం 29 వ వార్డు కు చెందిన శ్రీనివాస్ రెడ్డి (అర్.టి.సి),జ్యోతి ఆహ్వానం మేరకు వారి కుమారుడు, క్రాంతి కుమార్ రెడ్డి,కోడలు సుప్రజ ల వివాహం నిన్న జరిగింది. నేడు వారి నివాసానికి వెళ్లి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు అదే వార్డు కు చెందిన నూతనంగా ఏర్పాటు చేసిన పోచ రవీందర్ రెడ్డి సన్ రైజర్ ప్లే స్కూల్ ను ప్రారంభించి మరియు పూజా కార్యక్రమంలో హాజరై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారుమాజీ మంత్రివెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,నందిమల్ల అశోక్ పోచ రవీందర్ రెడ్డి,శేఖర్ నాయక్,భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి, భారతి చిట్యాల రాము సబ్బి రెడ్డి యుగంధర్ రెడ్డి రామ్ చంద్ర రెడ్డి, బలప్ప , డి ఎస్ గౌడ్ , పాండు , రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి నంది మల్ల సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



ఈరోజు నంద్యాల నందలి వైఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పదవ తరగతి విద్యార్థుల ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో చాగలమర్రి మండలంలో కు చెందిన ఆరుగురు విద్యార్థులు జిల్లా కలెక్టర్ గారి సమక్షంలో షైనింగ్ స్టార్స్ గా ప్రతిభ పురస్కారములను స్వీకరించడం జరిగినదిని ఎంఈఓ1 అనురాధ, ఎంఈఓ 2 న్యామతుల్లా తెలియజేశారు. విద్యార్థులు 20వేల నగదు బహుమతితో పాటు ఒక మెమెంటో ను మరియు ప్రశంసా పత్రం స్వీకరించడం జరిగినదని వారు తెలియజేశారు. చైతన్య భారతి పాఠశాలకు చెందిన పొన్నంపల్లి అంబికా శ్రీ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దూరు కు చెందిన షేక్ షవానా, జిల్లా పరిషత్ ఓరియంటల్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన మాచికంటి గాయత్రి,చైతన్య భారతి పాఠశాలకు చెందిన మీసా కనిష్ తేజ, జిల్లా పరిషత్ ఓరియంటల్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన పఠాన్ ఐజా అలీ, రాఘవేంద్ర పాఠశాల కు చెందిన హస్తం శైలజ అనే ఆరుగురు విద్యార్థులు ప్రతిభా పురస్కారాలను స్వీకరించడం జరిగినదని ఎంఈఓ లు తెలియజేశారు. విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు వారు అభినందనలు తెలియజేశారు.

# మహిళలపై, విద్యార్థులపై జరుగుతున్న అత్యాచారాలను హత్యలను అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి

**ఉదయం న్యూస్**




మహిళలపై చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలను హత్యలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా నంది విజయలక్ష్మి మాట్లాడుతూ సత్య సాయి జిల్లాలో దళిత మైనర్ బాలికపై జరిగిన సామూహిక అత్యాచార సంఘటన మరువక ముందే అనంతపురం జిల్లాకు చెందిన విద్యార్థిని హత్య చేసిన నిందితుల్ని తక్షణమే అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా రామకృష్ణ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని అత్యాచార హత్య ఘటన బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను హింసను అరికట్టే చర్యల్లో పోలీసు యంత్రాంగం కూడా పూర్తిగా విఫలమయిందని ఆమె అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై విద్యార్థులపై చిన్నారులపై అత్యాచారాలు హత్యలు విపరీతంగా పెరిగిపోతున్న పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సరైనది కాదని ఆమె తెలిపారు. అత్యాచారాలు హత్యల పైన స్పెషల్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని బాధిత మహిళలకు సత్వర న్యాయం జరిగేలా ఫాస్టు ట్రాక్ కోర్టు ద్వారా మూడు నెలల్లో కేసు విచారణ జరిపి నిందితుల్ని చట్టప్రకారం శిక్షించేలా చర్యలను తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింలకు మొండిచేయి

**ఉదయం న్యూస్ వనపర్తి.**



కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలిచట్టసభల్లో ముస్లింలకు అన్యాయం రాష్ట్ర మంత్రివర్గంలో దక్కని చోటుటిఆర్ఎస్ పార్టీ నాయకులు వనపర్తి జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్

షేక్ జహంగీర్తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలను అధికార కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా ఎదగకుండా బొంద పెడుతుందని ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్ కోసం మాత్రమే వాడుకుంటుందని భారత రాష్ట్ర సమితి మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్ షేక్ జహంగీర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తెలంగాణలో మాయ మాటలతో 100 అబద్ధాల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ముస్లింలకు ఇచ్చిన హామీ డిక్లరేషన్ లో అనేక అంశాలు పొందపరచి అమలు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 45 నియోజకవర్గాలలో ముస్లింల ప్రభావం ఉందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రాష్ట్ర వ్యాప్తంగా 45 నియోజకవర్గాలలో ముస్లింలకు ఓటు బ్యాంకు కలిగి ఉందని ఆయన అన్నారు. అంతే కదా రాష్ట్రవ్యాప్తంగా 14 శాతం జనాభా కలిగిన ముస్లింలకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం లేదని అదేవిధంగా శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్యేలు కూడా ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన నాయకులు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. గతంలో 10 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన భారత రాష్ట్ర సమితి నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ముస్లింలకు టిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పించిన సంగతి ఆయన గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా రెవెన్యూ శాఖ మంత్రిగా హోం శాఖ మంత్రిగా మహమూద్ అలీ పని చేశారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు చట్టసభలలో అన్యాయం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది ముస్లిం మైనార్టీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని ఇప్పటికి కూడా చెక్కుచెదరకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన ముస్లిం మైనార్టీలను ఎందుకు ఈ రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించలేదని ఆయన ప్రశ్నించారు. మంత్రివర్గ విస్తరణలో ముస్లిం మైనార్టీలకు ఈ ప్రభుత్వం మొండిచే చూపించడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ముందు తప్పుడు హామీలు అమలు కానీ హామీలు సాధ్యం కానీ అనేక మోసపూరితమైన హామీలు ఈ ప్రభుత్వం ఇచ్చిందని ప్రజలు ఇప్పటికే ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి ముస్లిం మైనార్టీ ప్రజలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.



# నూతన బైక్ కొనుగోలు

**ఉదయం న్యూస్ చాగలమర్రి**

నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చాగలమర్రి గ్రామంలో టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఎమ్మెస్ ఆన్సర్ బాషా గారి యువ అనుచరులలో ఒక్కరూ అయినా Sp మాబాషా నూతన బైక్ కొనుగోలు చేశారు. వారి యొక్క కోరిక మెరుకు మన టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు పెద్దాయన ఎమ్మెస్ అన్సర్ భాష చేతులమీదుగా ఓపినింగ్ చేయించి బైక్ ట్రయల్ వేసి ఎస్పి మా భాషకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కరోనా కారణంగా నిలిచిపోయిన రైలు సర్వీసులను తక్షణమే ప్రారంభించాలి... సిపిఐ

**స్టేషన్ మాస్టర్ కు డిమాండ్ పత్రాన్ని అందజేసిన తుగ్గలి మండల సమితి సభ్యులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



కరోనా కారణంగా నిలిచిపోయిన ప్యాసింజర్ మరియు ఎక్స్ప్రెస్ రైలు సర్వీసులను తక్షణమే ప్రారంభించాలని తుగ్గలి మండల సమితి సభ్యులు సోమవారం రోజున పెండేకల్ ఆర్.ఎస్ స్టేషన్ నందు ధర్నాను నిర్వహించారు. జూన్ 7,8 తేదీలలో రైలు సర్వీసులను ప్రారంభించాలని ప్రజల అభిప్రాయం కొరకు సంతకాల సేకరణను సిపిఐ పార్టీ నాయకులు నిర్వహించారు. అనంతరం సోమవారం రోజున తుగ్గలి మండల సమితి రైల్వే స్టేషన్ ఎదుట ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కరోనా సమయమప్పటి నుండి రైలు సర్వీసులు సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలియజేశారు. వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే పేద ప్రజలు,చదువుల కొరకు దూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు సరైన సమయంలో రైలు సర్వీసులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు రైల్వే ఉద్యోగులకు తెలియజేశారు. రాయలసీమ జిల్లా కేంద్రాలను కలుపుతూ రైలు సర్వీసులను తక్షణమే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రజల సౌకర్యార్థం నూతన రైలు సర్వీసులను కూడా ప్రారంభించాలని వారు రైల్వే అధికారులకు డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నబి రసూల్,సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్,సిపిఐ నాయకులు సూరారెడ్డి, మాబు పీర,డీలర్ రాజశేఖర్,రైతు సంఘం నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పసుపు జెండా వీడని కొంకుల

## పసుపు జెండాకు బాసటగా కొంకుల రాంబాబు

## కష్టకాలంలో సైతం పార్టీ వీడని నైజం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

స్వార్థ సంకుచిత భావాలతో నానాటికి కలుషితమవుతున్న రాజకీయ రంగంలో పార్టీ విలువలకు కట్టుబడి కష్ట కాలంలో సైతం తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను, క్షేత్రస్థాయి నాయకులను ఏకతాటి పై నడిపి పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషిచేసిన కొంకుల రాంబాబు, తెలుగు యువత నాయకుడిగా, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడిగా, బద్వేల్ మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షుడిగా పార్టీ అభివృద్ధి కోసం తనదైన శైలిలో పనిచేస్తూ వివాద రహితుడిగా పేరు తెచ్చుకున్న బద్వేల్ టిడిపి నాయకులు కొంకుల రాంబాబు. బద్వేల్ పట్టణ రాజకీయాలకు ఆది నుండి కీలకమైంది. ఈ ప్రాంతంలోని రాజు గారి వీధి, కోట వీధి, అబ్బ రాతి వీధి, మార్కెట్ వీధి, అమ్మవారి శాల వీధుల ప్రజలు ఓటర్లుగా బద్వేల్ పట్టణ రాజకీయ ప్రతినిధిని ఎన్నుకోవడంలో కీలక పాత్ర వహించేవారు.

సామాజికపరంగా తీసుకుంటే బలిజ, యాదవ, మైనారిటీ, వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ వర్గాలు ఎన్నికలలో గెలుపు ఓటములను శాసించేవి. బద్వేల్ పట్టణ విస్తృతిలో భాగంగా సిద్ద వటం, మైదుకూరు, నెల్లూరు రోడ్లు బాగా విస్తరించాయి.

స్థానికేతర ఓటర్ల చేరికతో మున్సిపాలిటీ ముఖచిత్రం మారిపోయింది. బద్వేలు గ్రామపంచాయతీ మున్సిపాలిటీగా మారే క్రమంలో టిడిపి తరఫున తన వర్గీయులను కాపాడుకుంటూ పట్టణంలోని పలు ప్రాంతాలలో ఉన్న కాపు నాయకులను కార్యకర్తలను రాంబాబు నిలుపుకోగలిగాడు.

నిజం చెప్పాలి అంటే బద్వేలు గ్రామపంచాయతీ కోటవీధి ప్రాంతం రాజకీయాలకు కేంద్ర బిందువు. అదే ప్రాంతం నుండి టిడిపికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాంబాబు తమ సామాజిక వర్గానికే చెందిన అప్పటి కాంగ్రెస్ నేటి వైయస్సార్సీపి బలమైన నాయకులను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. తమకు ఎదురొచ్చిన వారిని నయానో భయానో



లొంగదీసుకోవాలనుకున్న వైయస్సార్సీపి కుతంత్ర%శ్రీ% కొంకుల పట్టుదల ముందు తేలిపోయింది. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొంటానని వైయస్సార్ నేతల బెదిరింపులకు భయపడనని తెగేసి చెప్పిన రాంబాబు ఈ ప్రాంతంలో పసుపు జెండా ప్రాబల్యానికి తిరుగులేని కృషి చేశాడు.

**సామాజిక సేవలో!**

విద్యార్థి దశ నుండి సినీ నటుడు బాలకృష్ణపై ఉన్న అభిమానంతో అభిమాన సంఘం ఏర్పాటు చేసి తమ హీరో తరఫున పలు సామాజిక సాంఘిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు చేరువయ్యారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీకి దగ్గరయ్యాడు. టిడిపి తరఫున బద్వేల్ పట్టణ టిడిపి మున్సిపాలిటీ అధ్యక్షుడుగా పలు సేవలు అందించారు.రాంబాబు.

2014లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న రాంబాబును పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నారా లోకేష్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మలు స్వయంగా పరామర్శించారు. అనంతరం బద్వేలులో జరిగిన టిడిపి బహిరంగ సభలో రాంబాబుకు పార్టీ పరంగా సముచిత స్థానం కల్పిస్తామని బద్వేల్ పట్టణ ప్రజల సాక్షిగా హామీ ఇచ్చారు.

**చంద్రబాబు హామీ అమలయ్యే నా!**

కష్టనష్టాలకు ఓర్చి పార్టీ కోసం పనిచేసిన రాంబాబుకు నామినేటెడ్ పదవి ఇవ్వటం ద్వారా నాడు పార్టీ అధ్యక్షుడు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నట్లు అవుతుంది అని తమ నాయకుడైన రాంబాబుకు సముచిత స్థానం దక్కితే పార్టీ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆయన అభిమానులు, ఆయన సామాజిక వర్గ నాయకులు కోరుకుంటున్నారు.

ఆ దిశగా అధిష్టానం చర్యలు తీసుకుంటుందని ఆయన అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రతి జర్నలిస్టుకు బీమా చేయిస్తా.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

జర్నలిస్టులందరూ నాకు ఆత్మీయులే.నిజాలను నిర్భయంగా రాయడమే నిజమైన జర్నలిజం వృత్తి.వాస్తవాలను తెలుసుకొని నిర్భయంగా రాస్తేనే సమాజానికి మేలు.గ్రామస్థాయి నుంచి వచ్చిన నాకు జర్నలిస్టుల సమస్యలు తెలుసు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు వర్తింప చేస్తాం.త్వరలోనే జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం నిధులు మంజూరుపై హామీ.జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి జర్నలిస్టుకు తానే స్వయంగా బీమా చేయిస్తానని అందుకు సంబంధించిన చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జర్నలిస్టులకు హామీ.ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గం స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని ఒక సామాన్య వ్యక్తి గా ప్రజలతో మమేకమై నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.నియంత్రుత్వ పోకడాతో కాకుండా స్నేహపూర్వకంగా ఎవరి ఆత్మగౌరవం దెబ్బతీయకుండా స్వేచ్ఛ వాతావరణం లోపరిపాలననందిస్తానన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులగా ఉన్న జర్నలిస్టుల నిజాలను,సమస్యలను నిర్భయంగా వ్రాయాలని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో సామాన్యప్రజలకునిత్యావసరాలను సమాకుర్చడంల,రైతులకు,వ్యాపారస్తులకు మౌలిక వసతులు,సాగు నీరు,విధ్యుత్ సౌకర్యాలు కల్పించడం విఫలమైదన్నారు.నిర్లక్ష్యానికి,నిస్పృహ కు లోనైనా ప్రతి రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి తార్కణం నిలిచేలా చేసి చూపిస్తాన్నారు.చాలా ఏండ్లుగా. అసంపూర్తిగా. మిగిలిపోయినావనపర్తి జిల్లామండలాల ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం,అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు రాజీవ్ యువశక్తి పథకం వర్తింపు ప్రక్రియ పూర్తి చేసేందుకు తాను బాధ్యత తీసుకుంటాని జర్నలిస్టులకు భరోసా కల్పించారు.జర్నలిస్టుల కుటుంబాలకు విద్యా,వైద్యం రంగాలలో రాయితీలను కల్పించేలా,నియోజకవర్గం లోని ప్రతి జర్నలిస్టుకు భీమా సౌకర్యం తాను చేయిస్తానన్నారు.జర్నలిస్టులకు భవిష్యత్తు లో ప్రభుత్వం తరపున ఎటువంటి సహాయం చేసేందుకు ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు.జర్నలిస్టులు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు.వనపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్య ఆంధ్రాను సాధిద్దాం.!

**రాయచోటి, జూన్ 09:(ఉదయం ప్రతినిధి)**

శారీరక, మానసిక ఆరోగ్యం మరియు భావోద్వేగాల సమతుల్యతలు యోగాతోనే సాధ్యమని, అన్నమాచార్యుల వారి 617 వ జయంతిని పురస్కరించుకొని 617 మందితో తాళ్లపాక లో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని, జిల్లా వ్యాప్తంగా 32000 మందితో యోగాసనాలు వేయించి అన్నమాచార్యుల వారికి ఘన నివాళి ఇచ్చామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. యోగాంధ్ర 2025 జిల్లాస్థాయి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన తాళ్లపాక లోని 108 అడుగుల అన్నమాచార్యుల విగ్రహం వద్ద జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో.. 617 మందితో అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో యోగ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన తాళ్లపాక లోని 108 అడుగుల అన్నమాచార్యుల విగ్రహం వద్ద 617 మందితో కలిసి యోగా ఆసనాలు వేయడం జరిగిందన్నారు. తొలి తెలుగు వాగ్గేయకారుడు, తిరుమలేశుని పై 32వేల సంకీర్తనలు రచించిన సంకీర్తనాచార్యుడు అన్నమయ్య నడయాడిన నేలలో... ఆయన పేరుతో అన్నమయ్య జిల్లా ఏర్పడిందని, ఈ ఏడాది మే 9న 617 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ అన్నమాచార్యుల జయంతిని ఆయనను స్మరిస్తూ.. తాళ్లపాకలోని 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు 617 మందితో యోగాసనాలు వేసినట్లుగా పేర్కొన్నారు. అలాగే తిరుమలేశుని పై 32వేల సంకీర్తనలు రచించి జగద్విఖ్యాతి పొందిన సంకీర్తనాచార్యుడు.. శ్రీ అన్నమయ్య కు ఘన నివాళిగా జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో 32 వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహించామన్నారు. యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకుంటే శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎంతో పరిణితి చెందేలా ఉన్నతమైన జీవితం వైపు అడుగులు వేసే విధంగా మనకు ఎంతో ఉపకరిస్తుందని, నేడు ఇక్కడ వేసిన ఆసనాలను మరొక నెల రోజులపాటు అభ్యాసం చేస్తూ దానిని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలన్నారు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరి ఆరోగ్య ఆంధ్ర సాధ్యమవుతుందన్నారు. నేటి కార్యక్రమం విజయవంతంలో భాగస్వాములైన వారందరికీ కూడా కలెక్టర్ అభినందనలు తెలిపారు.ఇందులో భాగంగా మొదట ఉదయం ఆరున్నర గంటలకు ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అన్నమాచార్య కీర్తనలను పాడి అలరించారు. రాజంపేట హైదర్ నగర్ కు చెందిన మహిజ వేసిన యోగాసనాలు అందరిని అబ్బురపరిచాయి. అనంతరం యోగా గురువు రంగనాథరెడ్డి యోగ కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో వివిధ రకాల యోగ ఆసనాలు వేయించి ధ్యానం మరియు ప్రతిజ్ఞలతో యోగా కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు టిడిపి నాయకులు జగన్ మోహన్ రాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, రాజంపేట సబ్ కలెక్టర్ నైడియా దేవి, రాజంపేట అడిషనల్ ఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, డి ఆర్ డి ఏ పి డి సత్యనారాయణ, డ్వామా పీడీ వెంకటరత్నం, పిఆర్, ఆర్అండ్బి, విద్యుత్ శాఖ ఎస్ఈలు దయాకర్ రెడ్డి, సహదేవరెడ్డి, డిఎంహెచ్ఓ ఉషశ్రీ, పశుసంవర్ధక శాఖ అధికారి, రాజంపేట మండలం ప్రత్యేక అధికారి గురు ప్రకాష్, రాజంపేట తహసిల్దార్, ఎంపీడీవో, మండల అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు!షైనింగ్ స్టార్స్ అవార్డులు దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకొని గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని సుధా ఈవెంట్స్ ఫంక్షన్ హాల్



నందు జిల్లా యంత్రాంగం మరియు విద్యా శాఖ ఆధ్వర్యంలోజిల్లాలో పదవ తరగతి మరియు 12వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు "షైనింగ్ స్టార్స్ - 2025" అవార్డుల ప్రధానం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీరందరూ మీ భావాలను పంచుకుంటున్నప్పుడు నాకు చాలా సంతోషంగా అనిపించింది. అన్నమయ్య జిల్లాలో పదవ తరగతి, 12వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి షైనింగ్ స్టార్స్ గా అత్యుత్తమ ప్రతిభ కలిగిన పిల్లలుగా ప్రభుత్వంచే గుర్తింపు పొంది జీవితంలో మరొక స్థాయికి మీరు ఎదిగారని చెప్పారు. ఉన్నతికి దోహద పడిన ప్రతిభా అవార్డుకార్యక్రమంలో అవార్డు పొందిన విద్యార్థులు, తల్లిదండ్రులు ఇక్కడ మాట్లాడుతూ ఉంటేవారి మాటల్లోని సంతోషం... నా 12వ తరగతి అయిపోయినప్పటి గత జ్ఞాపకాలు, నేను అనుభవించిన సంతోషం గుర్తొచ్చాయి. 2002లో ఇంటర్మీడియట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఉమ్మడి రాష్ట్రం హైదరాబాదులో అప్పటి మరియు ప్రస్తుత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆరోజు ప్రతిభ అవార్డు అందుకున్న విద్యార్థులలో నేను ఒకడిని. అవార్డు అందుకున్న రోజు నేను కూడా ఐఏఎస్ ఆఫీసర్ అవుతానని అనుకోలేదు. ప్రతిభ ఉన్నప్పుడు మనం ఉన్నత లక్ష్యాలను పెట్టుకోవాలి. అప్పుడే ఖచ్చితంగా చేరుకుంటాము. మా అమ్మ నాన్న చదువుకోలేదు. కానీ నన్ను చదివించారు. ప్రతిభా అవార్డు తీసుకున్నాను, దాంతోపాటు స్కాలర్షిప్ కింద 12,500 రూపాయలు పొందాను. ఆనాడు ఎంసెట్ ద్వారా ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో సీటు వస్తే.. అక్కడ కట్టాల్సిన ఫీజు 5వేల రూపాయలు. హాస్టల్ ఫీజు మరొక రూ.7200లు. ఆ సంవత్సరం మొత్తం ఫీజులు నా స్కాలర్షిప్ తో సరిపోయి నేను చదువుకోవడానికి ఎంతో ఉపయోగపడింది. చదువు పూర్తయి, ఐఏఎస్ ఆఫీసర్ అయ్యి, ఆనాడు ఏ వ్యక్తి చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందుకున్నానో.. అదే వ్యక్తి ప్రభుత్వంలో నేడు ఈ జిల్లా కలెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఉండటం అనే భావన చాలా సంతోషం కలిగిస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ రోజు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ గారు ఆలోచించి.. పిల్లలో ప్రతిభను వెలికి తీయాలి, వాళ్లని ప్రోత్సహించాలి, వెన్ను తట్టి వాళ్లలో ఉన్న సామర్థ్యాన్ని వెలికి తీసి సమాజం ముందు గుర్తిస్తే వాళ్లకు కూడా వారిపై ఎంతో నమ్మకం కలుగుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని చెప్పారు. సమాజంలో నేడు ఎంతో పోటీ ఉంది. పిల్లలు అందరిలో కూడా ఒక్కొక్కరిలో ఒక్కొక్క రకంగా విభిన్నమైన ప్రతిభ కలిగి ఉంటారన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు, తల్లిదండ్రులకు అర్థమయ్యేలా రామాయణంలో హనుమంతుని కథను, అలాగే మొసలి, జింక, కోతి ఒకే రకమైన పోటీలో వాటి సహజ గుణాన్ని బట్టి ఒక్కొక్క చోట విజయం సాధించడం గురించి ఒక చిన్న కథను చెప్పారు. పిల్లలలో ఉన్న ప్రతిభను గుర్తించి పిల్లలు ఏది ఇష్టపడుతున్నారు, ఎక్కడ కష్టపడడానికి ఇష్టంగా ఉన్నారు, ఏ కష్టాన్ని ఇష్టంతో చేస్తారు, ఏ కష్టం చేస్తుంటే వారిలో ప్రేరణ కలుగుతూ ఉంటుంది, మరింత చేయాలనిపిస్తుంది, మరింత ఎదుగుదల కావాలనిపిస్తుందో తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహిస్తే పిల్లలు అత్యున్నత శిఖరాలకు చేరుకుంటారని, ప్రతిభ అవార్డుల ప్రాముఖ్యత తెలుస్తుందని చెప్పారు. విద్యార్థులు కూడా ఏ రంగంలో తమకు ఆసక్తి ఉందో ఆ రంగంలో లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అందుకోవడానికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న అత్యుత్తమ ప్రతిభను గుర్తించి వారిని వెన్ను తట్టి ప్రోత్సహించేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి, అలాగే విద్యాశాఖ మంత్రిలు షైనింగ్ స్టార్స్ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యాశాఖ వారికి, అవార్డు పొందిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అన్నమయ్య జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 185 మంది 10వ తరగతి విద్యార్థులకు మరియు అత్యుత్తమ మార్కులతో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన 36 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 20వేలు నగదు, మెడల్, ధ్రువీకరణ పత్రం లను జిల్లా కలెక్టర్ మరియు ముఖ్య అతిధుల చేతుల మీదుగా అందజేశారు.అంతకుముందుగా షైనింగ్ స్టార్ అవార్డు పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కార్యక్రమంలో తమ మనోభావాలను పంచుకొని ప్రతిభ గలిగిన విద్యార్థులను వెన్ను తట్టి ప్రోత్సహించడంతోపాటు, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి పై తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి రవి, డీఈఓ సుబ్రహ్మణ్యం, కళాశాల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల లెక్చరర్లు, ఉపాధ్యాయులు, ఎంఈఓలు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.అన్నమయ్య విగ్రహం వద్ద యోగా చేస్తున్న ఉద్యోగులు

# ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఎంతో ముఖ్యం

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి జిల్లా కేంద్రం 28వ వార్డ్ వెంగళరావు కాలనీలో కోట్ల శిరీష రవి ఆధ్వర్యంలో నిర్వహించి. ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరంలో అత్యధికంగా పాల్గొని దాదాపు 300 మంది వినియోగించుకోవడం జరిగింది అదేవిధంగా వైద్యులు ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని దానిని మనం చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని అదేవిధంగా ప్రతి ఒక్కరు రక్తం దానం చేసి మరొక ప్రాణాన్ని నిలబెట్టాలని తెలియజేయడం జరిగింది ఈ వైద్య శిబిరంలో ఏపీ వైసీ నేషనల్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి సామాజిక నాయకుడు పోచ రవీందర్ రెడ్డి , మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య, కోళ్ల వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, %MD% బాబా, ఉమ్మల్ల రాములు, నక్క రాములు యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి,వినోద్ గౌడ్, శివ గౌడ్, చరణ్ రాజ్, నాగార్జున, రవి సాగర్,నరేష్ సాగర్, దిలీప్ గౌడ్, వంశీ ముదిరాజ్, అబ్దుల్లా, విజయ్, రాములు, జీవన్, నిరంజన్, రోహన్, పాల్గొన్నారు

# దారి తప్పుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లక్ష్యం?

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



భూమి లేని వారిని గుర్తించి లబ్ధిదారులుగా కేటాయించండితెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో ఇండ్లు, జాగ లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేయాలని ఒక సదుద్దేశంతో పెట్టిన ఈ పథకాన్ని ఇందిరమ్మ కమిటీ నాయకులు సరైన లక్ష్యంతో పనిచేయడం లేదు. గ్రామాల్లో నిజమైన అర్హులకు చెందాల్సిన ఇందిరమ్మ ఇండ్లను దాదాపు భూమి ఉన్న వారికే, వారికి అనుకూలంగా ఉన్న వారికే ఇందిరమ్మ ఇళ్లకు పేర్లను అర్హులుగా ప్రకటించి అమలు చేస్తున్నారు. నిజమైన లబ్ధిదారులకు చెందడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి గ్రామసభల ద్వారా నిజమైన అర్హులను గుర్తించి ప్రభుత్వ లక్ష్యానికి చెడ్డ పేరు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం మీద ఉంది, కాబట్టి ఆ దిశగా నిజమైన లబ్ధిదారులకు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి కోరారు.

# ప్రజల నుండి చెత్తను స్వీకరిస్తున్న పారిశుద్ధ కార్మికులు



**తుగ్గలి:ఉదయం న్యూస్:** మండల కేంద్రమైన తుగ్గలి నందు సర్పంచ్ రవి, సర్పంచ్ గౌరవ సలహాదారులు తుగ్గలి నాగేంద్ర మరియు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఆదేశాల మేరకు పారిశుద్ధ కార్మికులు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా ప్రజల నుండి చెత్తను స్వీకరిస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ గౌరవ సలహాదారుడు తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ పనులను నిర్వహించి, గ్రామాలలో ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా ట్రాక్టర్ ద్వారా చెత్తను పారిశుద్ధ కార్మికుల ద్వారా తొలగిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రభుత్వం అందజేసిన తడి చెత్త,పొడి చెత్త టబ్బులను వినియోగించి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు. పారిశుద్ధ కార్మికులకు గత ఆరు నెలల నుండి పెండింగ్ లో ఉన్న జీతాలను తమకు మంజూరు చేయాలని పారిశుద్ధ కార్మికులు కోరుచున్నారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు అంజనయ్య,బెన్ని తదితరులు పాల్గొన్నారు.

# ‘కొమ్మినేని’ స్వయంకృతం...!?

ఉదయం న్యూస్:

సీనియర్ జర్నలిస్టు ‘కొమ్మినేని శ్రీనివాసరావు’ అరెస్టు అందరూ ఊహించిందే...? ‘సాక్షిటివి’లో అమరావతి మహిళల గురించి ‘కృష్ణంరాజు’ అనే జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలకు పరోక్షంగా మద్దతు ఇవ్వడంతోనే..‘కొమ్మినేని’కి కష్టాలు మొదలయ్యాయనే భావన జర్నలిస్టు వర్గాల్లో నెలకొంది. టిడిపిపై ఆయన గత కొన్నేళ్లుగా చేస్తోన్న దుష్ప్రచారానికి ఆయన ఎప్పుడో ఒకప్పుడు ఫలితాన్ని అనుభవిస్తారనే మాట ఆయా వర్గాల్లో ఉంది. ఒక జర్నలిస్టుగా చెప్పుకుంటూ..టిడిపి పార్టీ అంతానికి, ఆ పార్టీ అధినేత చంద్రబాబునాయుడిని దెబ్బతీయడానికి ఎన్నో ఎత్తులు వేస్తూ, వ్యూహాలు పన్నుతూ, జగన్ కుట్రలకు చేయూతనందిస్తూ ఆయన చేస్తోన్న కుతంత్రం చివరకు ఆయననే దెబ్బతీసింది. టిడిపి అధినేత చంద్రబాబుకు ఆయనకు దేనివల్లో విభేదాలు వచ్చాయి.ఒకప్పుడు చంద్రబాబు కిచెన్ క్యాబినెట్‌లో ‘కొమ్మినేని’ సభ్యుడంటారు. మరి ఏ విషయంలో వారి మధ్య విబేధాలు వచ్చాయో కానీ..తరువాత కాలంలో అవి..వారిని ఆగర్భశత్రువుల్లా మార్చాయంటారు. అయితే..ఆ విభేదాలను విబేధాలుగా ఉంచకుండా...ఆయన చంద్రబాబుపై శతృత్వాన్ని ప్రదర్శించారు. చంద్రబాబుపై జగన్ గెలిస్తే సంబరాలు చేసుకుంటూ అదేదో..తన విజయమన్నట్లు..జగన్ చంద్రబాబుపై ఓడిపోతే..తానే ఓడిపోయినట్లు ఆయన భావించి బాధపడేవారు. ఏడాది క్రితం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిస్తే..‘కొమ్మినేని’ తట్టుకోలేకపోయారు. కనీసం చంద్రబాబు ప్రభుత్వానికి ఆరు నెలలు సమయం కూడా ఇవ్వకుండానే దాడి మొదలెట్టారు.





ఈ దాడి నేపథ్యంలోనే ఇప్పుడు కట్టుతప్పారు.‘కృష్ణంరాజు’ అనే జర్నలిస్టు చేస్తోన్న వ్యాఖ్యల వల్ల ఇబ్బంది వస్తదన్న జానం ‘కొమ్మినేని’కి ఉంది. కానీ..చంద్రబాబు భయస్థుడు..తననేమీ చేయలేడులే..అనే తేలికభావంతో...కృష్ణంరాజు వ్యాఖ్యలను సమర్థించాడు. కృష్ణంరాజు పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నప్పుడు ఆయనకు ‘కొమ్మినేని’ కూడా తాళం వేశాడు. దీంతో..ఆయనంత ఆయనే..చంద్రబాబుకు దొరికిపోయాడు. గతంలో..చంద్రబాబును ఎన్నిసార్లు గేళిచేసినా..ఎగతాళి చేసినా..ఎద్దేవా చేసినా..అవమానించినా..చంద్రబాబు ఎప్పుడూ ‘కొమ్మినేని’ విషయాన్ని సీరియస్‌గా తీసుకోలేదు. శిశుపాలుడి తప్పులు లెక్కేస్తున్న కృష్ణపర్మాత్తలాగా చంద్రబాబు ‘కొమ్మినేని’ ఏమి చేసినా..సమయం వచ్చే వరకూ..చూస్తూనే ఉన్నారు. ఎప్పుడైతే మహిళల విషయంలో ‘కొమ్మినేని’, కృష్ణంరాజు నీచమైన వ్యాఖ్యలు చేశారో.. ఆ వెంటనే చంద్రబాబు తన తడాఖా చూపించారు. రాష్ట్ర వ్యాప్తంగా కేసులు నమోదు చేయించడంతో పాటు..ఆయనను వెంటనే అరెస్టు చేయించారు. అయితే..మొదటి, రెండో రోజు చంద్రబాబు మౌనంగా ఉండడంతో..ఇక తననేమీ చేయరులే..అన్న ధీమాతో ‘కొమ్మినేని’ ఉన్నారు. అయితే..ఎపి పోలీసులు హైదరాబాద్ వెళ్లి ఆయనను అరెస్టు చేయడంతో ‘కొమ్మినేని’ బిత్తరపోయారు. తాను ఇది ఊహించలేదని తరువాత వాపోయారు. సుధీర్ఘమైన జర్నలిజం చరిత్ర ఉన్న‘కొమ్మినేని’ ఇలా పతనమవడానికి ప్రధాన కారణం..ఆయన స్వయం కృతమే.

ఒకప్పుడు ఆయన సచివాలయంలో ముఖ్యమంత్రుల పత్రికా సమావేశానికి వస్తే..ముఖ్యమంత్రులుగా ఉన్న చంద్రబాబు కానీ, రాజశేఖర్‌రెడ్డి కానీ, రోశయ్య కానీ, కిరణ్‌కుమార్‌రెడ్డి కానీ..శ్రీనివాసరావుగారూ..అంటూ..ఆయన ప్రశ్నకు స్పందించేవారు. ఆయనకు ఎంతో గౌరవం ఇచ్చేవారు. అప్పట్లో ఆయన ఈనాడు, ఆంధ్రజ్యోతిల తరుపున ఆయా పత్రికా సమావేశాలకు హాజరయ్యేవారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పత్రికలను చూసి ఆయనకు గౌరవం ఇచ్చేవారు. అయితే..ఆయన ఎప్పుడైతే దుష్టసాంగత్యం పట్టారో..అప్పటి నుంచి ఆయన కెరీర్ దెబ్బతింది. ఈనాడు నుంచి ఆయనెందుకు నిష్క్రమించారో..ఎవరికీ పెద్దగా తెలియదు. ఏదో పెద్ద డీల్‌లో రామోజీకి దొరికిపోయారని, దాంతో..ఆయనను ఈనాడు గేట్ వద్దే సెటిల్ చేసి పంపారంటారు. తరువాత ఆంధ్రజ్యోతిలో ఆయన చేరారు. అక్కడ కొంత కాలం పనిచేసి ఎన్‌టివిలో చేరడంతో..ఆయన కెరీర్ కు మచ్చలు పడడం ఆరంభమైంది. ఎన్‌టివిలో చేరిన తరువాత ‘జగన్’ వత్తాసు పలుకుతూ..ఆయన చేసిన షోలు అప్పట్లో..ప్రాధాన్యత కల్గించాయి. ‘జగన్’ గెలుస్తారని సర్వేల మీద సర్వేలు వదలడం..తరువాత వారు చేసిన సర్వేలు పల్టీలు కొట్టడంతో..ఎన్‌టివి యాజమాన్యం ఆయనను తమ సంస్థనుంచి తీసేసింది. అయితే..దీనిని ‘కొమ్మినేని’ మరోవిధంగా చెప్పుకుంటాడు. తనను చంద్రబాబే ఆ సంస్థ నుంచి తీయించారని అడిగిన వారికి అడగనివారికి చెపుతుంటాడు. తరువాత..’ పంచన చేరాడు.

ఇక అక్కడ నుంచి ‘చంద్రబాబు’పై ప్రతికారం ఎలా తీర్చుకోవాలి..టిడిపిని ఎలా నాశనం చేయాలనే ధ్యేయంతో పనిచేశాడు. అయితే..ఆయన అనుకున్నదేదీ చేయలేకపోయాడు. ’ బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిచిన తరువాత..ఆయనేమీ చేసినా..ఆయనకు తిరుగులేదు..వీరుడు శూరుడు అంటూ..ఆకాశానికెత్తాశారు. 2024 ఎన్నికల్లో ‘జగన్’ ఓడిపోరని, ఆయన మళ్లీ గెలుస్తారని ఆయన మళ్లీ గెలిస్తే టిడిపి, ‘చంద్రబాబు’ అనేదే ఉండదని దాంతో తన శపథం నెరవేరుతుందనే ఆశతో ఆయన ఉన్నారు. అయితే..అవేవీమీ జరగకపోవడంతో..ఆయనకు‘జగన్’కు వచ్చినట్లు ఫ్రస్టేషన్ వస్తోంది. ఎంతో జాగ్రత్తగా ఉండే ఆయన ఈ ఫ్రస్టేషన్‌తోనే.. ‘కృష్ణంరాజు’ విషయంలో దొరికిపోయారు. దాంతో జీవిత చరమాంకంలో జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వస్తోంది. బహుశా ఆయన ఈ జైలు జీవితాన్ని ఊహించి ఉండరేమో...? ఒకప్పుడు ‘రామోజీరావు’ వంటి ఉద్దండితో పనిచేసిన ఆయనకు సమాజంలో మంచి గౌరవ మర్యాదలు లభించాయి. ఎప్పుడైతే..‘జగన్’ సాన్నిహిత్యాన్ని కోరుకున్నాడో.. అప్పటి నుంచే ఆయన పతనం మొదలైంది. ఏది ఏమైనా...మన పెద్దవాళ్లు చెబుతుంటారు కదా..దుష్టసాంగత్యంతో.. నష్టపోతారని.. ‘కొమ్మినేని’ విషయంలో సరిగ్గా అలానే జరిగింది. దీనికి ఆయన ఎవరినీ నిందించాల్సిన అవసరం లేదు. అంతా ఆయన స్వయంకృతమే...!?

# ఎంగిలి మెతుకుల వెధవలను వెలివేయాలి..!?

ఉదయం న్యూస్:

దశాబ్దాలగా వేర్వేరు పత్రికల్లో పనిచేసి, సొమ్ములు దండిగా సంపాదించుకున్నా కొంత మంది జర్నలిస్టులకు ఇంకా సొమ్ముల యావ పోవడం లేదు. ఈ సొమ్ములు సంపాదించడానికి ఏమి చేయడానికైనా..కొంత మంది సిద్ధపడిపోతుంటారు. వందలకోట్లు సంపాదించినా, పదుల సంఖ్యల్లో ప్లాట్లు కొనుక్కున్నా వీరికి మాత్రం ఇంకా సొమ్ములు కావాల్సిందే. దీని కోసం..వాళ్లు పచ్చి దొంగలైనా ఫర్వాలేదు, రేపిస్టులైనా ఫర్వాలేదు.. హంతకులైనా ఫర్వాలేదు..దేశద్రోహులైనా ఫర్వాలేదు ..వాళ్లు తిని పడేసే ఎంగిలిమెతుకుల కోసం తమ జర్నలిజాన్ని అడ్డుపెట్టడానికి అరనిమిషమైనా..ఆగరు. వాళ్లూ..వీళ్లూ అని కాదు..అందరూ అదే బాపతు. కుడి ఎడమా..అన్నట్లు తయారైంది జర్నలిస్టుల సమాజం. కొందరు కోట్లు కోసం తమ విలువలను అమ్మేసుకుంటుంటే.. కొందరు లక్షలు..మరి కొందరు కవర్లకు అమ్ముడు పోతున్నారు. నిఖారుస్సుగా పనిచేసేవాళ్లు కోసం దివిటీ ఏసుకుని వెతకాల్సిందే.. అయితే...అందరూ ఎంతో కొంత చెడిపోయినా..కొంత వరకూ సమాజం కోసం పనిచేస్తున్నారనే చెప్పుకోవాలి. వీళ్లు తమ కుటుంబాల కోసం..తమ కోసం..కొంత చెడిపోయి ఉండవచ్చు. వీళ్లు పూర్తిగా సమాజానికి హాని కరం కాదు. కానీ..కొందరు మాత్రం ఎంగిలి మెతుకుల కోసం ఎంత దూరమైనా వెళతారు. చివరకు స్వంత భార్య, పిల్లలను కూడా.. నడిబజారులో పెట్టేస్తారు.




తాజాగా సాక్షి ఛానెల్‌లో జరిగిన వ్యవహారం అందరికీ తెలిసిందే. తమకు ఎంగిలి మెతుకులు పడేస్తున్నా తమ యజమానిని మెప్పించేందుకు ఇద్దరు వృద్ధ జర్నలిస్టులు..ఏమేమి వాగారో..ఇక్కడ రాయడం లేదు. కానీ..వాళ్లు సమాజానికి చేసిన గాయం..ముఖ్యంగా అమరావతిపై కక్కిన విషం ఇప్పుడు ప్రతి ఒక్కరి గుండెల్లో ముల్లులా గుచ్చుకుంటోంది. ఈ రోజు వీళ్లు చేసినట్లే గత కొన్నాళ్లుగా కొన్ని వందల యూట్యూబ్ ఛానెల్స్ అమరావతి మహిళలపై విషం చిమ్మారు. ఇప్పటికీ చిమ్ముతూనే ఉన్నారు. వాళ్లు చేసిన నేరం ఏమిటి..? రాష్ట్రం కోసం భూములు ఇవ్వడమేనా..వారు చేసిన నేరం. ఎవడో రాజకీయ నాయకుడికి ఇక్కడ రాజధాని నిర్మించడం ఇష్టం లేకపోతే..వాడు కక్కిన సొమ్ముతో...మహిళల వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తారా..? అసలు వీళ్లను జర్నలిస్టులు అనవచ్చా..? సమాజంలో... ఇప్పటికే..జర్నలిస్టులంటేనే అసహ్యంగా చూస్తున్నారు..? ఒకప్పుడు సమాజం నుంచి ఎంతో గౌరవం పొందిన వాళ్లు ఇప్పుడు ఇలా అవడానికి కారణం ఎవరనేది పక్కన పెట్టి..ఇప్పటికైనా..కొన్ని విలువలతో బతకడానికి ప్రయత్నం చేయాలనే ఆలోచన చేయాలి. మొత్తం భ్రష్టుపట్టి పోయిన వ్యవస్థను బాగుచేయలేం కానీ..ఎంతో కొంతమేర మెరుగవడానికి ఏమి చేయాలనేదానిపై నూతనంగా ఎంపికయిన ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కృషి చేయాలి. జర్నలిస్టుల్లో నైతిక విలువలు పెంపొందించడానికి, అనైతిక పనులు చేస్తోన్నవారిని హెచ్చరించడానికి ప్రెస్ అకాడమీ నూతన ఛైర్మన్ చొరవ తీసుకోవాలి. జర్నలిస్టు సంఘాలు కూడా ఇటువంటి వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ప్రభుత్వం ఇటువంటి వారిపై చర్యలు తీసుకుంటే..అది పత్రికా స్వేచ్ఛకు విఘాతం అంటూ రోడ్ల మీదకు రాకూడదు. మన అమ్మను, మన చెల్లెళ్లను, మన ప్రాంతాన్ని అవమానించిన వారి విషయంలో యూనియన్లకు అతీతంగా వ్యవహరించాలి. కక్కిన కూటి కోసం..ఆశ పడేవారిని జర్నలిస్టు సమాజం వెలివేయాలి. దీనిలో రెండో మాటకు తావులేదు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి దోహదపడుతుందని

జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ఫిర్యాదుదారుల నుంచి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్ల మరియు ఇతర అర్జిలు మొత్తం 88 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

ఇట్టి కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

బద్వేలు ఉదయం ప్రతినిధి




ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..చింతకొమ్మదిన్నె మండలం జె. కొత్తపల్లి కి చెందిన నూకబోయిన రామ మూర్తి తన అధీనంలో ఉన్న భూమి కి ఆన్లైన్ చేసి పట్టాదారు పాస్ బుక్ ఇవ్వాలని అభ్యర్తించారు. కడప చెందిన గాయాజ్ బాషా ఊటుకూరు దగ్గర మా స్థలమును రైల్వే గేటు కోసం పోయిందని దానికి నష్ట పరిహారం కొరకు విన్నవించారు.దువ్వూరు మండలం కానగూడూరు కు చెందిన పి. ఖాసీంబూ తన ఇంటికి కరెంటు, నీటి వసతి కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్డీసీ వెంకటపతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, డిఆర్డీఏ పిడి రాజ్యలక్ష్మి, డ్వామా పిడి ఆదిశేషా రెడ్డి, మెప్మా పిడి కిరణ్ కుమార్, ఐసీడీఎస్ పిడి శ్రీలక్ష్మి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో గ్రూపిజం కు ఎప్పుడూ తావు లేదు పనిచేసే గ్రూపు, పని చేయని గ్రూపే ఉన్నాయ్!”



జూన్ 12న. వై.ఎస్.షర్మిలా రెడ్డి కడప పర్యటన విజయవంతం చేయాలి!

జిల్లా ప్రజల మనోభావాలు, సమస్యలు తెలుసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యం.

డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి

బద్వేలు ఉదయం ప్రతినిధి

గుజరాత్ లో ఏఐసీసీ ఆమోదించిన తీర్మానాన్ని ప్రజలకు వివరించడానికి, జిల్లా సమస్యలను తెలుసుకోవడానికి మరియు పార్టీ పునర్నిర్మాణ దిశగా చర్యలు తీసుకోవడానికి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వై.ఎస్. షర్మిలారెడ్డి కడప పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి పిలుపునిచ్చారు.

సోమవారం ఇందిరా భవన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో విజయ జ్యోతి మాట్లాడుతూ ం “కాంగ్రెస్ పార్టీ ఎన్నో పోరాటాలను చూసింది. తిరుగుబాటు చేసినవారిని ఎదుర్కొనడంలో కాంగ్రెస్ పార్టీ కి అనుభవం ఎక్కువ. పార్టీ లో గ్రూపులు రెండు మాత్రమే %–% ఒకటి పనిచేసే గ్రూపు, రెండోది పని చేయని గ్రూపు. గ్రూపిజాన్ని పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించదు,” అని స్పష్టం చేశారు.పీసీసీ అధ్యక్షురాలిగా వై.ఎస్. షర్మిలారెడ్డి పార్టీ శ్రేణులను ఒకతాటిపైకి తీసుకురావడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. జూన్ 12న మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు కడప ఐ.ఎం.ఎ. హాల్లో జరగనున్న పార్టీవివిధ అంశాలపై సమీక్ష సమావేశాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయ జ్యోతి పిలుపునిచ్చారు.విలేకర్ల సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేటర్లు జమ్మలమడుగు, పొద్దుటూరు, కమలాపురం, పులివెందుల శివమోహన్ రెడ్డి, ఇర్ఫాన్ బాషా, మీగడ అశోక్ రెడ్డి, ధ్రువకుమార్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి అలీ ఖాన్, సిరాజుద్దీన్, గౌస్ పీర్, సంజయ్ కాంత, రహమతుల్లా ఖాన్, రఫీఖ్ ఖాన్, మూరతోటి విజయకుమార్, సుశీల్ కుమార్, నీలం, గౌరీ, వెంకటస్వామి, ముబారక్ , ముబారక్, రాజశేఖర్ రెడ్డి, పైరోజ్, మహబూబ్ బాషా, శీలం గంగయ్య, తదితర నాయకులు హాజరయ్యారు. మైనుద్దీన్ ఖాన్, కమల్ భాష, తదితరులు పాల్గొన్నారు




## బాలయ్య జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాలు

కౌతాళము ఉదయం న్యూస్:

అని దానాలలో కన్నా రక్తదానం ఎంతో మిన్న ముస్లిం మైనారిటీ ముఖ్య కార్యదర్శి అబ్దుల్ రెహ్మాన్

అన్ని దానాల కంటే రక్తదానం ఎంతో మిన్న అని పోయే ప్రాణం ఒక్క రక్తదానంతోనే ప్రాణదాతలు అవుతారని ముస్లిం మైనారిటీ ముఖ్య కార్యదర్శి అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు సోమవారం బాలయ్య జన్మదిన సందర్భంగా ఏడిపి వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ రక్తదాన శిబిరం ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు జి చెన్న బసప్ప, బాపురం శివ మోహన్ రెడ్డి మరియు రైతు సంఘం కార్యదర్శి వెంకటపతిరాజు హాజరయ్యారు. కౌతాళంలో చెన్న బసప్ప ధని ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన పక్కదాన శిబిరానికి భారీగా అభిమానులు పాల్గొన్నారు.65 వ జన్మదిన వేడుకలు కు రక్తదానాన్ని తల సేమియా చిన్నారుల కోసం ఈ రక్తదానాన్ని సేకరించడమైనది, పేద ప్రజలకు భోజనాలు ఏర్పాటు చేసి బాలయ్య వేడుకల్లో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, జై బాలయ్య, జై బాలయ్య, అనే ని నాదానాలతో మారుమ్రాగించారు, ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, దొడ్డన్న గౌడ్, కురుగోడు, నీలకంఠ రెడ్డి, బండుకుంటే గుండప్ప, సర్పంచ్ రవి, ఈరప్ప రాజనందు ,సిద్దు గొట్టయ్య , చౌదరి సోమశేఖర్, రాజబాబు, మంజునాథ్, బసవ, భాష, భీమయ్య, హుగ్గి నాగ, హోటల్ బసవరాజ్..బాలయ్య ఫ్యాన్స్ తదితరులు పాల్గొన్నారు

## తహసీల్దార్‌పై కొడవలితో దాడి..

తూర్పు గోదావరి: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దారుణం జరిగింది. అయినవిల్లి తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న నాగలక్ష్మమ్మపై మీసాల సత్యనారాయణ అనే వ్యక్తి కొడవలితో దాడి చేశాడు. ఈ దాడిలో తహసీల్దార్‌కు గాయాలయ్యాయి. సత్యనారాయణ మద్యం మత్తులో ఉన్నాడని, గతంలో కూడా నేర చరిత్ర కలిగి ఉన్నాడని సమాచారం. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తహసీల్దార్‌ను పరామర్శించిన కలెక్టర్.. జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని హామి ఇచ్చారు.

తూర్పు గోదావరి జిల్లా అయినవిల్లిలోని తహసీల్దార్ కార్యాలయంలో దారుణం జరిగింది. విధుల్లో ఉన్న మహిళా తహసీల్దార్‌పై ఓ వ్యక్తి కొడవలితో దాడి చేశాడు. దీంతో ఆమె చేతికి గాయం అయింది. అక్కడున్న సిబ్బంది అతడిని బయటకు లాక్కువచ్చి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలికి వచ్చి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన జరిగింది. తొత్తరమూడి శివారు జోగిరాజుపాలెంకు చెందిన మీసాల సత్యనారాయణ అనే వ్యక్తి.. శుక్రవారం సాయంత్రం కార్యాలయంలో సిబ్బంది ఉండగానే అయినవిల్లి తహసీల్దార్ కార్యాలయంలోకి హఠాత్తుగా వచ్చాడు. అనంతరం తన సంచిలో దాచి ఉంచిన కొడవలిని తీసి తహసీల్దార్‌పై నాగలక్ష్మమ్మపై విసిరాడు. ఈ దాడిలో తహసీల్దార్ చేతికి గాయమైంది. ఈ క్రమంలో అక్కడున్న కార్యాలయ సిబ్బంది వెంటనే అప్రమత్తమై దాడిని చేసిన వ్యక్తిని బయటకు లాక్కువచ్చారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసుల సత్యనారాయణను అదుపులోకి తీసుకున్నారు. అయితే దాడి చేసిన క్రమంలో నిందితుడు మద్యం మత్తులో ఉన్నాడని సిబ్బంది తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లు.. ముందుగా ఈ జిల్లాల్లోనే..



తెలంగాణ: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పట్టణ ప్రాంత నివాసాలపై ప్రత్యేక దృష్టి సారించారు. నిరుపేదల కోసం.. ఉన్నచోటే బహుళ అంతస్తుల ఆవాసాలు (%+%ం3) కట్టాలని నిర్ణయించారు. నాలుగు ఐటీడీఏల పరిధిలోని గిరిజనులకు 13,266 ఇళ్లు, అలాగే 16 ఎస్టీ నియోజకవర్గాలకు 8,750 గృహాలు అనుమతించారు. మొత్తంగా 22,016 ఆవాసాలు కేటాయించారు. దేశంలో ఏ ప్రభుత్వం కూడా నివాసానికి ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేయదని గుర్తు చేస్తూ.. ఇది నిరంతర కార్యక్రమం అని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.. రాష్ట్రంలోని నిరుపేదలకు ఆత్మగౌరవంతో కూడిన నివాసాలు కల్పించే దిశగా కీలక ప్రణాళికలను ఆవిష్కరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా పట్టణ ప్రాంతాల్లోని పేదల గృహ నిర్మాణాలపై ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు. గతంలో నిర్మించిన దూర ప్రాంతాల ఇళ్ల ఆక్రమణ సమస్యలను దృష్టిలో ఉంచుకొని.. ఇప్పుడు నివాసముంటున్న చోటే బహుళ అంతస్తుల గృహ సముదాయాలు నిర్మించాలని నిర్ణయించారు.

హైదరాబాద్‌తో పాటు వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, కరీంనగర్ వంటి ప్రధాన నగరాల్లోని మురికివాడల్లో ఈ వినూత్న గృహాలు రూపుదిద్దుకోనున్నాయి. ప్రారంభ దశలో హైదరాబాద్‌లోని 16 మురికివాడలను ఇందుకు ఎంపిక చేశారు. ఇది నిరుపేదలు తమ ఉపాధి అవకాశాలను కోల్పోకుండా, తాము అలవాటు పడిన పరిసరాల్లోనే నివసించేందుకు దోహదపడుతుంది.

అంతేకాకుండా... రాష్ట్రంలోని గిరిజన సోదరుల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. భద్రాచలం, ఉట్నూరు, ఏటూరునాగారం, మున్ననూరు అనే నాలుగు ఐటీడీఏ (సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ) ప్రాంతాల్లోని చెంచు, కొలం, తోటి, కొండరెడ్ల వంటి ప్రత్యేకించి వెనుకబడిన గిరిజన వర్గాలకు 13,266 ఆవాసాలను అనుమతించారు. దీంతో పాటు.. రాష్ట్రంలోని 16 షెడ్యూల్డ్ తెగల నియోజకవర్గాలకు 8,750 నివాసాలను కేటాయించారు. మొత్తంగా.. గిరిజన జాతులకు ఇప్పటివరకు 22,016 ఇందిరమ్మ గృహాలు మంజూరయ్యాయి. ఈ నివాసాల నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించేలా అర్హులను గుర్తించి, పనులు వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నిరుపేదలు సొంతింటి కలను నెరవేర్చుకోలేకపోయారని.. ప్రభుత్వం తమ ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా ఈ పథకాన్ని చేపట్టిందని మంత్రి పొంగులేటి పునరుద్ఘాటించారు. దేశంలో ఏ రాష్ట్రమూ పేదల ఇంటికోసం ఐదు లక్షల రూపాయలు వెచ్చించట్లేదని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవ నివాసాలను నిర్మించి ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఇందుకోసం రూ.22,500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారీగా ఆవాసాలు లభిస్తాయని ఆయన భరోసా ఇచ్చారు.

## హైదరాబాద్ నుంచి 'వన్ డే'లో తిరుపతి టూర్..

తిరుమల: శ్రీవారి భక్తులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. హైదరాబాద్ నుండి ఒక్కరోజులోనే తిరుమలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుని తిరిగి వచ్చేందుకు ప్రత్యేక ప్యాకేజీని అందుబాటులోకి తెచ్చింది. ఉదయం 7 గంటలకు బయలుదేరి, దర్శనం అనంతరం రాత్రి 8 గంటలకు తిరిగి చేరుకునేలా రూపొందించారు. ఈ ప్యాకేజీ ధర రూ.12,499 కాగా, రెండు రోజుల ప్యాకేజీ కూడా అందుబాటులో ఉంది. మరిన్ని వివరాల కోసం తెలంగాణ టూరిజం వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

తిరుమల శ్రీవారి భక్తులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఒక్క రోజులోనే తిరుమల వెళ్లి స్వామి వారిని దర్శించుకుని.. తిరిగి వచ్చేందుకు ప్రత్యేక ప్యాకేజీని అందుబాటులోకి తెచ్చింది. సాధారణంగా తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణం కావాలంటే ఎంత లేదన్నా రెండు రోజుల సమయం పడుతుంది. విమానంలో వెళ్తే తిరుమలకు త్వరగా చేరుకోవచ్చు. కానీ అక్కడ భక్తుల రద్దీని బట్టీ దర్శనానికి పట్టే సమయం ఆధారపడి ఉంటుంది.

ప్రస్తుతం వేసవి సెలవుల నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకు వెళ్తున్నారు. క్యూ కాంప్లెక్స్‌లు అన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. దర్శనానికి ఏకంగా 20 గంటల సమయం పడుతుందంటే.. భక్తుల రద్దీ ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈక్రమంలో తాజాగా తెలంగాణ ప్రభుత్వం.. శ్రీవారి దర్శనానికి వెళ్లాలనుకునే భక్తులకు శుభవార్త చెప్పింది. ఒక్కరోజులోనే తిరమల వెళ్లి దర్శనం చేసుకుని.. తిరుగు ప్రయాణం అయ్యేలా ఓ టూర్ ప్యాకేజీని తీసుకువచ్చింది.

తెలంగాణలోని శ్రీవారి భక్తులకు రాష్ట్ర పర్యాటక శాఖ శుభవార్త చెప్పింది. ఒక్కరోజులోనే తిరుమల వెళ్లి.. స్వామి వారిని దర్శించుకుని తిరిగి వచ్చేలా ఓ టూరేజ్ ప్యాకేజీని అందుబా టులోకి తెచ్చింది. దీనిలో భాగంగా ఉదయం 7 గంటలకు హైదరాబాద్ నుంచి బయలు దేరితే.. తిరుమల వెళ్లి స్వామి వారిని దర్శనం చేసుకుని.. సాయంత్రం 8 గంటల వరకు తిరిగి ఇంటికి చేరుకునేలా దీన్ని రూపొందించింది. అయితే ఈ టూర్ ప్యాకేజీ ధరలు కాస్త భారీగానే ఉన్నాయి. ఒక్కరికి రూ.12,499లు చెల్లించాలి. దీనితో పాటుగా తెలంగాణ టూరిజం శాఖ మరో రెండు రోజుల టూర్ ప్యాకేజీలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని ధర రూ.15,499గా నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల కోసం www.tourism.telangana.gob.in వెబ్‌సైట్‌కు వెళ్లి తెలుసుకోవచ్చు

**ఉదయం 6.55 గంటలకు విమానం ఎక్కితే.. 8 గంటలవరకు రేణిగుంటలో దిగుతాము. అక్కడ నుంచి కారులో తిరుపతి హోటల్‌కు తీసుకెళ్తారు.**

**అక్కడకు వెళ్లి ఫ్రెషప్ అయిన తర్వాత.. కారులో తిరుమలకి తీసుకెళ్తారు. మధ్యాహ్నం 1 గంటలోపు తిరుమల శ్రీవారి దర్శనం పూర్తి చేసుకుని.. తిరిగి తిరుపతికి చేరుకుంటారు హెటల్‌కు వచ్చి గంటసేపు రెస్ట్ తీసుకోవచ్చు**

**తర్వాత తిరుచానూర్‌లో పద్మావతి అమ్మవారిని దర్శించుకోవచ్చు ఆతర్వాత అటు నుంచి విమానాశ్రయం తీసుకెళ్తారు. సాయంత్రం 6.35 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుంచి ఫ్లయిట్ బయలుదేరుతుంది**

**హైదరాబాద్ వచ్చే సరికి రాత్రి 7.45 గంటలకు దిగుతారు ఇక తిరుపతి వన్ డే ఫ్లయిట్ టూర్ ప్యాకేజీ ధర ఒక్కొక్కరికి రూ.12,499లుగా నిర్ణయించారు.**

**ఈప్యాకేజీలో ఫ్లైట్ టికెట్, కారు ట్రావెల్ ఛార్జెస్,రెండు చోట్ల ప్రత్యేక దర్శనాలకు అవకాశం ఉంది.**

## ఏకంగా లేడీ ఎస్సై మీదే దాడి



ఖమ్మం: జిల్లా కల్లూరులో శుక్రవారం రాత్రి సంచలన ఘటన చోటుచేసుకుంది. కల్లూరు ఎన్ఎస్‌పీ సెంటర్ వద్ద హెటల్ సిబ్బందితో గొడవపడుతున్న రాయల రాము అనే వ్యక్తిని వారించేందుకు వెళ్లిన ఎస్సై హరితపై దాడి జరిగింది. రాము, అతని అనుచరులు ఎస్సైతో వాగ్వాదానికి దిగి, ఆమెను నెట్టేశారు. పోలీసులు రాముతో పాటు ఆరుగురిని అదుపులోకి తీసుకుని పెనుబల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ ఘటన కల్లూరులో కలకలం రేపింది. ఖమ్మంలో సంచలన ఘటన వెలుగు చూసింది. విధి నిర్వహణలో ఉన్న లేడీ ఎస్సై మీద దాడి చేశాడో వ్యక్తి. ఇప్పుడీ సంఘటన సంచలనంగా మారింది. ఖమ్మం జిల్లా, కల్లూరు పట్టణంలో శుక్రవారం రాత్రి ఈ సంఘటన చోటు చేసుకుంది. విధి నిర్వహణలో ఉన్న ఓ మహిళా ఎస్ఐ పై ఓ వ్యక్తి దాడికి పాల్పడ్డ ఘటన శుక్రవారం రాత్రి ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణంలో చోటుచేసుకుంది.

తల్లాడ మండలానికి చెందిన రాయల రాము అనే ఒక వ్యక్తి.. శుక్రవారం రాత్రి.. కల్లూరు ఎన్ఎస్‌పీ సెంటర్లో ఉన్న ఓ హెటల్ వద్దకు వెళ్లి.. సిబ్బందితో గొడవపడ్డాడు. అది కాస్త ముదరడంతో.. పరస్పరం ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. చుట్టు పక్కల ఉండే వారు గొడవ ఆపడానికి ప్రయత్నించినా వారు శాంతించలేదు. రాము అంతటితో ఆగక.. తల్లాడలో ఉన్న తన స్నేహితులకు ఫోన్ చేసి పిలిపించాడు. వారంతా కలిసి హెటల్‌పై దాడికి పాల్పడంతో.. హెటల్ యజమాని.. వెంటనే కల్లూరు పోలీసులకు కాల్ చేశాడు. విషయం తెలుసుకున్న కల్లూరు ఎస్ఐ హరిత.. సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికీ కూడా గొడవ ఇంకా సద్దుమణగలేదు. పరిస్థితి గమనించిన ఎస్ఐ హరిత.. వారికి నచ్చజేప్పేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో రాము.. మహిళా ఎస్ఐ అయిన హరిత పట్ల అనుచితంగా ప్రవర్తించా డు. ఆమెపై దాడి చేసే ప్రయత్నం చేశాడు. మహిళా అని కూడా చూడకుండా.. ఆమె మీద చేయి వేశాడు. భుజాన్ని పట్టుకుని బలంగా వెనక్కి తోశాడు. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. కల్లూరు పోలీసులు.. రాము, అతడి అనుచరులు ఆరుగురుని అదుపులోకి తీసుకుని.. పెనుబల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఇక్కడ ఒక ఆశ్చర్యకరమైన అంశం ప్రచారంలోకి వచ్చింది. లేడీ ఎస్ఐ మీద దాడి చేసిన రాము స్థానిక కాంగ్రెస్ నాయకుడు అని ప్రచారం జరుగుతోంది. ఇక ఈ సంఘటనపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. మహిళా ఎస్ఐ మీద ఇలా దాడి చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మహిళా ఎస్ఐ మీద ఇంద దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరి ఈ సంఘటనపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి అంటున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

## హనీమూన్ వెళ్తూ.. వాటర్ బాటిల్ కోసం దిగి.. అనంత లోకాలకు..




సికింద్రాబాద్: పెళ్లైన మూడు నెలలకే ఉరగొండ సాయి అనే యువకుడు హనీమూన్‌కు వెళ్తూ రైలు ప్రమాదంలో మరణించాడు. గోవాకు వెళ్లేందుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చిన సాయి, నీళ్ల బాటిల్ కోసం దిగి తిరిగి ఎక్కే ప్రయత్నంలో కాలు జారి పట్టాలపై పడ్డాడు. తీవ్ర గాయాలపాలైన అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన అతని కుటుంబంలో విషాదం నింపింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు ప్రారంభించారు. కోటి ఆశలతో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన ఆ యువకుడి జీవితం అర్ధాంతరంగా ముగిసింది. నిండు నూరేళ్లు భార్యాబిడ్డలతో కలిసి బతకాలని ఆశించిన వ్యక్తి.. అనుకోని విధంగా ప్రాణాలు కోల్పోయి విగతజీవిగా మారాడు. పాపం పెళ్లై మూడు నెలలే అవుతోంది. కానీ ఇంతలోనే తరలిరాని లోకాలకు పయనం అయ్యాడు. హనీమూన్‌కి వెళ్లి భార్యతో సరదగా గడుపుదామని భావించిన వ్యక్తి.. రైల్వే స్టేషన్‌లోనే ప్రాణాలు విడిచాడు. కడదాక తోడుగా ఉంటానని ప్రమాణం చేసిన భర్త.. అర్ధాంతరంగా తనువు చాలించడంతో.. నవ వధువు గుండెలవిసేలా ఏడుస్తోంది. ఆమె చూసిన ప్రతి ఒక్కరు పాపం.. ఎంత కష్టం వచ్చింది అనుకుంటున్నారు. మరి ఇంతకు ఏం జరిగిందంటే.. హనీమూన్‌కు వెళ్లి సంతోషంగా గడపాలని భావించిన నవ దంపతుల ప్రయాణం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. గోవా బయలుదేరిన దంపతుల్లో.. వరుడు ప్రమాదవశాత్తు రైలు పట్టాల మీద పడి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ పట్టణానికి చెందిన ఉరగొండ సాయి(28) అనే వ్యక్తి.. స్థానికంగా ఉన్న గిఫ్ట్ ఆర్టికల్స్ తయారు చేసే కంపెనీలో పని చేస్తుండేవాడు. అతడికి మూడు నెలల క్రితం పెళ్లైంది. ఇక తాజాగా సాయి.. హనీమూన్‌కు గోవా వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. రైలు టికెట్లు కూడా బుక్ చేసుకున్నాడు.

శుక్రవారం నాడు వారి ప్రయాణం. దీంతో ఆరోజు ఉదయమే సాయి తన భార్య, బావమరిది, మరి కొందరు స్నేహితులతో కలిసి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు వెళ్లాడు. అప్పటికే రైలు ప్లాట్‌ఫామ్ మీదకు వచ్చి ఉంది. దీంతో సాయి, అతడితో పాటుగా ఉన్న వారంతా వెళ్లి రైలు ఎక్కారు. అయితే ట్రైన్ కదలడానికి మరికొంత సమయం ఉండటంతో.. నీళ్ల బాటిల్ కొనడం కోసం సాయి కిందకు దిగాడు. .

ఈలోపు రైలు బయలుదేరింది. సాయి కిందే ఉండటంతో.. రైలులో ఉన్న అతడి స్నేహితులు చైన్ లాగి ట్రైన్ ఆపారు. రైలు ఆగడంతో.. ఆర్పీఎఫ్ పోలీసులు సాయి స్నేహితులు ఉన్న బోగిలోకి వెళ్లి.. చైన్ ఎందుకు లాగారని ప్రశ్నించారు. వారు విషయం చెప్పినప్పటికీ.. పోలీసులు వారిని బోగి నుంచి ప్లాట్‌ఫామ్ మీదకు తీసుకువచ్చారు. ఈ విషయం తెలియని సాయి రైలు ఎక్కాడు. అయితే స్నేహితులు లేకపోవడంతో.. వారిని పోలీసులు తీసుకువెళ్లారు అని తెలుసుకుని.. వారి దగ్గరకు వెళ్లాడు. పోలీసుల దగ్గరకు వెళ్లి తన ఫ్రెండ్స్‌ని వదిలిపెట్టమని.. చైన్ లాగినందుకు ఫైన్ చెల్లిస్తామని రిక్వెస్ట్ చేశాడు సాయి. రైలు వెళ్లిపోతుంది వదిలిపెట్టమని పోలీసులను వేడుకున్నాడు. కానీ వారు అందుకు అంగీకరించ చలేదు. ఇంతలో ట్రైన్ కదలడంతో.. అప్పటికే దానిలో సాయి భార్య, బావమరిది ఉండటంతో.. వారి కోసం రైలు ఎక్కేందుకు ప్రయత్నించాడు. వేగంగా వెళుతున్న ట్రైన్ ఎక్కుదామని ప్రయత్నించగా కాలు జారి.. రైల్వే ప్లాట్‌ఫాం, పట్టాలకు మధ్యలో పడిపోయాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఇది గమనించి వెంటనే అతడిని చికిత్స కోసం సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించాడు. అక్కడ చికిత్స పొందుతూ.. సాయి చనిపోయాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసలు దర్యాప్తు చేస్తున్నారు. సాయి మృతితో అతడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

## హైడ్రా చేసిన ఆ పనికి వేలాది కుటుంబాలకు రిలీఫ్..



హైదరాబాద్: రసూల్‌పుర నాలాలో 150 మీటర్ల పొడవునా ఉన్న ఆక్రమణలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. పాత ఆనంద్ థియేటర్ వద్ద 18 మీటర్ల వెడల్పు ఉన్న నాలా, పాట్నీ ప్రాపర్టీస్ వద్ద 5 మీటర్లకు తగ్గిపోవడం వల్ల స్వల్ప వర్షాలకే వేలాది కుటుంబాలు వరదలతో ఇబ్బంది పడుతున్నాయి. ఈ నిర్మాణాల తొలగింపుతో వరదల నుంచి వేలాది కుటుంబాలకు ఊరట లభించనుంది. కూల్చివేతల అనంతరం రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడతామని కంటోన్మెంట్ సీఈఓ హామీ ఇచ్చారు. నాలాలో పేరుకుపోయిన మట్టిని తొలగించి, నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్న వాణిజ్య భవనాలను తొలగించేందుకు కూడా చర్యలు తీసుకోనున్నారు.

## ఓయో రూంలో భర్త.. ఎంట్రీ ఇచ్చిన భార్య..

మహబూబాబాద్ జిల్లాలో ఒక ఓయో రూమ్‌లో వ్యక్తి, మరొక మహిళతో అనైతిక సంబంధం కొనసాగిస్తుండగా అతని భార్య కుటుంబంతో దాడి చేసింది. ఈ వ్యక్తులు ఒక ప్రధాన పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్, పట్టణ కార్యదర్శిగా తెలుస్తోంది. గతంలోనూ ఇలాంటి వ్యవహారం నడిపిస్తుండగా.. హెచ్చరించినట్లు అతడి భార్య చెప్పుకొచ్చింది. అయినా.. వారి తీరు మారకపోవడంతో భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఓయో రూమ్‌లు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్నాయని.. కఠిన నిబంధనలు అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకున్న ఒక ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఒక ఓయో రూమ్‌లో ఓ వ్యక్తి తన భార్యతో కాకుండా.. మరో మహిళతో అనైతిక సంబంధం కొనసాగిస్తుండగా.. అతని భార్య కుటుంబ సభ్యులతో కలిసి దాడి చేసింది. మహబూబాబాద్ మున్సిపాలిటీకి చెందిన ఓ ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్, అదే పార్టీకి చెందిన పట్టణ ప్రధాన కార్యదర్శి (మాజీ కౌన్సిలర్ భర్త)ల మధ్య ఈ వ్యవహారం జరిగినట్లు తెలుస్తోంది. వారిద్దరూ రహస్యంగా గడుపుతుండగా, ఈ విషయం తెలుసుకున్న అతడి భార్య, బంధువులతో కలిసి ఓయో రూమ్ వద్దకు చేరుకొని తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. అనంతరం వారిద్దరికీ దేహశుద్ధి చేసినట్లు సమాచారం.

ఈ సంఘటన అనంతరం.. భార్య డయల్ 100కు, జిల్లా ఎస్పీకి జరిగిన విషయాన్ని తెలియజేసింది. వెంటనే పట్టణ పోలీసులు ఆ ఓయో రూమ్ వద్దకు చేరుకున్నారు. ఈ విషయంపై బాధితురాలి భార్య మాట్లాడుతూ, గతంలోనూ ఒకసారి తన భర్తను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, అనుచిత సంబంధాన్ని వదిలేయమని గట్టిగా మందలించి విడిచిపెట్టానని, అయినా అతను తన పద్ధతి మార్చుకోలేదని ఆవేదన వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటి ప్రవర్తనను కొనసాగించడంతోనే, ఈసారి ఓయో రూమ్‌లో పట్టుకొని వారికి తగిన బుద్ధి చెప్పాల్సి వచ్చిందని వివరించింది. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులను అభ్యర్థించింది. దేహశుద్ధికి గురైన మహిళ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రంలో సపోర్ట్ పర్సన్‌గా విధులు నిర్వహిస్తుండటం గమనార్హం. ఈమె షీ టీమ్ విభాగానికి చెందిన ద్విచక్ర వాహనాన్ని ఉపయోగిస్తున్నట్లు, అదే వాహనంపై ఓయో రూమ్ వద్దకు చేరుకోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భరోసా కేంద్రం అనేది మహిళలకు, చిన్నారులకు రక్షణ, సహాయం అందించే ఒక కీలకమైన ప్రభుత్వ విభాగం. అలాంటి స్థానంలో పనిచేస్తున్న వ్యక్తి ఇలాంటి అనైతిక సంబంధంలో భాగం కావడం విస్మయానికి గురిచేస్తుంది.

ఓయో రూమ్‌లు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయని చాలా కాలంగా విమర్శలున్నాయి. ఇటీవల ఓయో యాజమాన్యం తమ ప్రవేశాలకు కఠిన నిబంధనలను అమలు చేస్తున్నామని ప్రకటించిన ప్పటికీ.. ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉండటం పట్టణ ప్రజల్లో ఆందోళనను పెంచుతోంది. ఉన్నతాధికారులు స్పందించి.. ఓయో రూమ్‌లు, లాడ్జీలలో ప్రవేశానికి, వాటి కార్యకలాపాల పర్యవేక్షణకు మరింత కఠిన నియమాలను తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇది కేవలం మహబూబాబాద్‌కే కాకుండా.. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి వివాదాలు చోటుచేసుకోకుండా నివారించడానికి అవసరం. ప్రజల భద్రత, నైతిక విలువల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ప్రభుత్వాలు ఆచరణలో చూపాలి.



## గాంధీలో అందుబాటులోకి అత్యాధునిక వైద్యం..

సికింద్రాబాద్: గాంధీ ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. దీర్ఘకాలిక నొప్పులకు ఉపశమనం కలిగించే ఇంటర్వెన్షన్ ప్రొసీజర్స్‌ను ప్రారంభించారు. భుజం, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న ముగ్గురు రోగులకు ఈ విధానంలో చికిత్స అందించారు. ఈ చికిత్సలో ఇంజెక్షన్లు మాత్రమే వాడతారని, శస్త్రచికిత్సలు ఉండవని వైద్యులు తెలిపారు. ప్రైవేటులో వేలకు వేలు ఖర్చయ్యే ఈ చికిత్సను గాంధీ ఆస్పత్రిలో ఉచితంగా అందిస్తున్నారు. ఓపీ విభాగంలో సోమవారం నుంచి శనివారం వరకు పెయిన్ క్లినిక్ సేవలు అందుబాటులో ఉంటాయి. మనలో చాలా మంది ఎవైనా చిన్నా, చితక అనారోగ్య సమస్యలు వస్తే.. మందు బిళ్లలు వేసుకునో.. లేదంటే స్థానికంగా ఉండే చిన్న చిన్న క్లినిక్‌లకు వెళ్లి వైద్యం చేయించుకుంటారు. సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటే ప్రభుత్వాస్పత్రికి వెళ్తారు. చాలా తక్కువ మంది మాత్రమే ప్రైవేటు హస్పిటల్‌కు వెళుంటారు. తీవ్ర అనారోగ్య సమస్యలు అయితే ప్రభుత్వ పెద్దాస్పత్రులు అయిన గాంధీ, ఉస్మానియాకు వెళ్తుంటారు.

ఇక్కడ ఉచిత వైద్యం అందుబాటులో ఉంటుంది. కనుక.. హైదరాబాద్ నుంచే కాక జిల్లాలు, పొరుగు రాష్ట్రాల నుంచి కూడా రోగులు ఈ ఆస్పత్రులకు వచ్చి వైద్యం చేయించుకుంటారు. ఈ క్రమంలో గాంధీ ఆస్పత్రిలో మరో అత్యాధునిక వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇకపై రోగులకు ఖరీదైన వైద్య సేవలన్ని ఫ్రీగా అందుబాటులోకి వస్తాయి అంటున్నారు. దీనివల్ల పేదవారికి వేల రూపాయలు ఆదా అవుతాయని అంటున్నారు. ఆ వివరాలు..

సికింద్రాబాద్, గాంధీ ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. దీర్ఘకాలంగా బాధిస్తున్న నొప్పులకు చికిత్స చేసి త్వరగా ఉపశమనం కల్పించే ఇంటర్‌వెన్షన్ ప్రొసీడర్స్ వైద్య విధానం అమల్లోకి వచ్చింది. శుక్రవారం నాడు ఈ విధానంలో ముగ్గురు రోగులకు చికిత్స అందించారు. ఇటీవల గాంధీ ఆస్పత్రి అనస్తీషియా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెయిన్ క్లినిక్‌లో ఈ రోగులకు.. అత్యాధునిక ఇంటర్వెన్షన్ ప్రొసీడర్స్ ద్వారా చికిత్స అందించినట్లు గాంధీ సూపరింటెండెంట్ తెలిపారు. చికిత్సలో భాగంగా బాధితులకు అత్యాధునిక వైద్య యంత్రాలైన అల్ట్రాసౌండ్, రేడియోఫ్రీక్వెన్సీ మెషీన్ల ద్వారా వైద్యం అందించామని తెలిపారు. ప్రస్తుతం ఈ ముగ్గురు రోగులు కోలుకుంటున్నారని వెల్లడించారు.

ఈ ముగ్గురు రోగులు.. మూడు వేర్వేరు సమస్యలతో బాధపడుతున్నారని వైద్యులు వెల్లడించారు. వీరిలో ఒకరికి తీవ్రమైన భుజం నొప్పి కాగా, మరో ఇద్దరు గత కొన్నాళ్లుగా కీళ్ల నొప్పుల (క్రానిక్ నీ ఆర్థరైటీస్) సమస్యతో బాధపడుతున్నారని వైద్యులు తెలిపారు. ఇక శుక్రవారం నాడు ఈ ముగ్గురికి.. గాంధీ పెయిన్ క్లినిక్‌లో ఇంటర్‌వెన్షన్ ప్రొసీడర్స్ ద్వారా చికిత్స అందించామని వైద్యులు చెప్పుకొచ్చారు. ఈ అత్యాధునిక ఇంటర్‌వెన్షన్ చికిత్సలో.. కేవలం ఇంజక్షన్లు మాత్రమే వాడతామని.. సర్జరీలు ఉండవని తెలిపారు.

దీర్ఘకాలంగా సతాయిస్తున్న మొండి నొప్పులకు ఈ ఇంటర్‌వెన్షన్ ప్రొసీడర్స్ వైద్య విధానం ఎంతో ఉపయోగపడుతుందని గాంధీ వైద్యులు వెల్లడించారు. ఇదే చికిత్సకు ప్రైవేటు ఆస్పత్రుల్లో వేల రూపాయలు వసూలు చేస్తారని.. కానీ గాంధీ ఆస్పత్రిలో మాత్రం ఈ వైద్య విధానాన్ని ఉచితంగా అందించనున్నట్లు ప్రకటించారు. గాంధీ ఆస్పత్రిలో అందుబాటులోకి తెచ్చిన పెయిన్ క్లినిక్ సేవలు.. గాంధీ ఓపీ విభాగంలో సోమవారం నుంచి శనివారం వరకు పెయిన్ క్లినిక్ అందుబాటులో ఉంటుందన్నారు. దీనిపై పేదలు, సామాన్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల దుర్మరణం

మేడ్చల్ మల్కాజిగిరి: జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఏదులాబాద్ సమీపంలో జరిగిన ఈ దుర్ఘటనలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మృతి చెందారు. మరో ఇద్దరు గాయపడ్డారు. వీకెండ్ కావడంతో ఫామ్ హౌస్‌లో విందు ఏర్పాటు చేసుకున్నారు. అర్ధరాత్రి వరకూ మద్యం సేవించి, రాత్రి ఒంటి గంట సమయంలో భోజనం కోసం వెళ్లి తిరిగి వస్తుండగా.. కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో ఈ విషాదం చోటుచేసుకుంది.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల వీకెండ్ పార్టీ విషాదంగా మారింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు దుర్మరణం పాలయ్యారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు గాయపడ్డారు. వీరు ప్రయాణిస్తున్న కారు అర్ధరాత్రి అదుపుతప్పి రోడ్డు పక్కన విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఫామ్ హౌస్‌లో అర్ధరాత్రి వరకూ మద్యం తాగుతూ పార్టీ చేసుకొని.. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో బిర్యానీ కోసం కారులో బయటికి రావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

హయత్ నగర్ పరిధిలోని కుంట్లూరుకి చెందిన భార్గవ్ యాదవ్, సైనిక్‌పురికి చెందిన వర్షిత్, ఓల్డ్ అల్వాల్‌కు చెందిన ప్రవీణ్, విశాఖపట్టణానికి చెందిన దినేష్.. హైదరాబాద్‌లోని అసెంచర్ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. వీకెండ్ కావడంతో శుక్రవారం (జూన్ 6) రాత్రి ఏదులాబాద్‌లోని విహారి ఫామ్ హౌస్‌లో విందు ఏర్పాటు చేసుకున్నారు. అర్ధరాత్రి వరకు మద్యం సేవించి అక్కడి నుంచి డిన్నర్ కోసం హెటల్ వెతుక్కుంటూ వెళ్లారు. డిన్నర్ చేసిన అనంతరం తమ కారులో తిరిగి ఫామ్ హౌస్‌కు బయల్దేరారు. రాత్రి 2 గంటల సమయంలో ఏదులాబాద్ సమీపంలో వారు ప్రయాణిస్తున్న కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ప్రమాద సమయంలో కారు అతివేగంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం దాటికి భార్గవ్ యాదవ్, వర్షిత్.. కారులో నుంచి ఎగిరి రోడ్డు మీద పడ్డారు. తలకు బలమైన గాయాలు కావడంతో వారిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవింగ్ చేస్తున్న ప్రవీణ్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దినేష్ మాత్రం ఈ ప్రమాదం నుంచి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

స్థానికులు అందించిన సమాచారం మేరకు ఘట్‌కేసర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించారు. ఘటనపై కేసు నమోదు చేశారు. మృతదేహాలను గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. యువకుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి సమాచారం అందించారు.



## టీషర్ట్, నిక్కర్‌లో పవన్ కళ్యాణ్..

విజయవాడలోని కానూరు ప్రాంతంలో ఓ సెలూన్ ఓపెనింగ్‌కి హాజరైన పవన్ కళ్యాణ్ స్టైలిష్ లుక్‌తో ఫ్యాన్స్‌ని ఆకట్టుకున్నారు. స్కై బ్లూ టీషర్ట్, బ్లాక్ షార్ట్, వైట్ షూస్, కొత్త హెయిర్ స్టైల్‌తో డిప్యూటీ సీఎం పవన్ యంగ్ లుక్‌లో మెరిశారు. జిమ్ నుంచి ఇంటికి వెళ్లే సమయంలో సడెన్‌గా అక్కడ ఆగిన పవన్‌తో ఫ్యాన్స్ ఉత్సాహం వెల్లివిరిసింది. కొద్ది నెలల క్రితం పొట్టతో ట్రోలింగ్ ఎదుర్కొన్న పవన్, మళ్లీ ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టి ఫొటోల్లో స్లిమ్ లుక్‌లో కనిపించారు.

మెగాస్టార్ చిరంజీవి తెలుగు తెరకు బ్రేక్ డ్యాన్స్ నేరిస్తే.. ఆయన తమ్ముడు పవన్ కళ్యాణ్ స్టైల్‌కి ఐకాన్‌గా మారారు. ఇప్పుడంటే యంగ్ హీరోలు ట్రెండీ దుస్తులు వేసుకుని ఫ్యాషన్ అంటూ ఫోజులు కొడుతుంటారు గానీ.. పాతికేళ్ల క్రితమే తెలుగు తెరపై ఫ్యాషన్‌కి కేరాఫ అడ్రస్‌గా మారారు పవన్. బద్రి, తమ్ముడు, తొలిప్రేమ, గుడుంబా శంకర్, ఖుషీ.. ఇలా ఒకటేమిటి తన అన్ని సినిమాల్లోనూ పవన్ ట్రెండీ లుక్‌లో అదరగొట్టేసేవారు. ఆయన వేసుకున్న టీషర్ట్, ఫ్యాంట్స్ కోసం యూత్ పిచ్చెక్కినట్లు షాపింగ్ మాల్స్ చుట్టూ తిరిగేవారంటే ఆశ్చర్యం కలగకమానదు. పవన్ ఏ సినిమా తీసినా, ఏ ఈవెంట్‌కి వెళ్లినా ఎలాంటి కాస్ట్యూమ్స్ వేసుకుంటారా? అని ప్రేక్షకులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూసేవారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఆయన వైట్ డ్రెస్‌లో తప్ప వేరే దుస్తుల్లో ఆయన్ని చూడటమే గగనమైపోయింది. సినిమాల్లో కూడా ఫ్యాషన్ దుస్తులు వేసుకోవడం తగ్గించేశారు. ఆయన ఇప్పుడు హీరో మాత్రమే కాదు.. ఓ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి కూడా. దీంతో పవన్‌ని బయట ఇకపై ఫ్యాషన్ దుస్తుల్లో చూడలేమా అని ఫ్యాన్స్ తెగ ఫీలైపోతూ ఉంటారు. అయితే వారి ఆశలు నెరవేర్చేలా సరికొత్తగా కనిపించారు పవన్ కళ్యాణ్

తాజాగా విజయవాడలో ఓ సెలూన్ ఓపెనింగ్‌కి హాజరైన పవన్ కళ్యాణ్ తన పాత స్టైల్‌ని అభిమానులకు గుర్తుచేశారు. స్కై బ్లూ కలర్ టీషర్ట్, బ్లాక్ షార్ట్, ఫుల్ వైట్ షూస్ వేసుకుని డిఫరెంట్ హెయిర్ స్టైల్‌తో కనిపించారు పవన్. డిప్యూటీ సీఎం అయ్యాక ఈ రేంజులో కనిపించడం ఇదే తొలిసారి. ఒక్క స్టైలిష్ లుక్‌తో ఇన్నాళ్ల ఫ్యాన్స్ ఆకలి తీర్చేశారు. సెలబ్రిటీలకు హెయిర్ స్టైలిస్ట్‌గా వ్యవహరించే రామ్ కొనికికి హైదరాబాద్లోని జూబ్లీ హిల్స్ ఏరియాలో 'సెలూన్ కొనికి' పేరుతో ఒక స్టూడియో ఉంది. ఇప్పుడు ఏపీలో విజయవాడలోని ఎంజీ రోడ్డులో మరో స్టూడియో ఓపెన్ చేశారు. ఆదివారం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఆ స్టూడియో లాంచ్ ఘనంగా జరిగింది. హైదరాబాద్‌లో స్టూడియో లాంచ్ కూడా పవన్ చేతుల మీదుగా జరగడం విశేషం. రామ్ కొనికికి పవన్ కళ్యాణ్ అంటే చాలా ఇష్టం. ఆయన పవన్ కళ్యాణ్ భక్తుడని.. రాముడి వెంట హనుమంతుడిలా పవన్ వెంటే ఉంటారని ఇండస్ట్రీలో అంటుంటారు. తనకు అత్యంత ఆత్మీయుడైన రామ్ కోసం పవన్ కళ్యాణ్ స్వయంగా వచ్చి స్టుడియో ప్రారంభించారు.

స్టైలిష్ లుక్‌లో పవన్ కారు దిగగానే అక్కడికి వచ్చిన వారంతా అవాక్కయ్యారు. ఆయన పవనేనా అని కాసేపు కళ్లార్పకుండా చూశారు. ఆయన రాకతో ఆ ప్రాంతమంతా జన సందోహంగా మారిపోయింది. పవన్ లుక్ చూసి కొందరు 'ఓజీ' షూటింగ్ అనుకున్నారట.

మొత్తానికి పవన్ ఈ ఘటన ద్వారా అభిమానులకు కనువిందు చేశారనే చెప్పాలి. కొంతకాలంగా రాజకీయాల్లో బిజీగా మారిపోయిన పవన్ ఫిట్‌నెస్‌ని పట్టించుకోలేదన్న విమర్శలు వచ్చాయి. కుంభమేళాలో ఆయన పవిత్ర స్నానం చేస్తున్నప్పుడు తీసిన ఫోటోల్లో భారీ పొట్టతో లావుగా కనిపించడంతో ట్రోలింగ్ జరిగింది. అయితే కొద్దిరోజులుగా వరుసగా సినిమా షూటింగుల్లో పాల్గొంటున్న ఆయన మళ్లీ ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టి యంగ్ లుక్‌లోకి మారిపోయారు. ఆయన నటించిన 'హరిహర వీరమల్లు' ఈ నెల 12న విడుదల కావాల్సి ఉండగా వాయిదా వేస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. మరోవైపు సుజీత్ డైరెక్షన్లో తెరకెక్కుతోన్న 'ఓజీ' దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. మొత్తానికి ఈ ఏడాది ద్వితీయార్థంలో రెండు సినిమాలతో పవన్ ప్రేక్షకుల ముందుకు రానున్నారు.

## ఒట్టేసి చెబుతున్నా..





డైరెక్టర్ మారుతి ప్రస్తుతం శక్తికి మించిన భారాన్ని, ఒత్తిడిని మోస్తున్నారు. డార్లింగ్ ప్రభాస్ ఫ్యాన్స్ నుంచి వస్తున్న ఒత్తిళ్లను తట్టుకుంటూ రాజా సాబ్ మూవీని తీస్తున్నారు. అసలు ఈ కాంబోని ప్రకటించినప్పుడు ఎంతగా విమర్శలు వచ్చాయి.. ఎంతగా వ్యతిరేకించారో అందరికీ తెలిసిందే. ఎప్పుడూ పాన్ ఇండియా అని వెళు_న్నా.. మన ఆడియెన్స్ కోసం ఓ సినిమా కూడా చేయడం లేదు.. ఇది అలాంటిదే అని మారుతి ప్రాజెక్ట్ గురించి అప్పట్లో ప్రభాస్ చెప్పారు.

రాజా సాబ్ నుంచి సరైన అప్డేట్ రావడం లేదు అని ఫ్యాన్స్ అంతా నిరాశ, నిస్పృహలో ఉన్నారు. అయితే ఇక ఫ్యాన్స్ తాకిడి తట్టుకోలేక రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. డిసెంబర్ 5న రాజా సాబ్ రిలీజ్ కాబోతోందంటూ ప్రకటన అయితే చేసేశారు. ఈ మేరకు రిలీజ్ చేసిన పోస్టర్ మీద కూడా ట్రోలింగ్ జరిగింది. ఇదేదో ఎడిటెడ్, ఏఐ ఇమేజ్ అని యాంటీ ఫ్యాన్స్ ట్రోలింగ్ చేశారు. మరి పూర్తి సినిమా వచ్చాక ఇంకెలా రెచ్చిపోతారో చూడాలి.

ప్రభాస్ ప్రస్తుతం హను రాఘవపూడి మూవీతో బిజీగా ఉన్నారు. ఈ మూవీ సెట్స్‌కి వెళ్లేందుకు అనుపమ్ ఖేర్ నానా కష్టాలు పడ్డ సంగతి తెలిసిందే. ఇక ఫౌజీ షూటింగ్ ఓ వైపు శరవేగంగా జరుగుతోంది. ఇంకో వైపు మారుతి ఈ రాజా సాబ్ పనుల్ని కంప్లీట్ చేసే పనిలో పడ్డారు. అప్పట్లో నెలకు ఓ పాటను రిలీజ్ చేద్దామని పబ్లిక్‌గా అన్నారు మారుతి. కానీ ఇంత వరకు రాజా సాబ్ మ్యూజికల్ అప్డేట్లు లేకుండా పోయాయి. తమన్ ఆల్రెడీ కంపోజింగ్ పూర్తి చేశారా? లేదా? అన్నది కూడా తెలియడం లేదు. ఇక తాజాగా మారుతి తన ప్రేమ కథా చిత్రం సినిమా మీద స్పందించాడు. ఈ మూవీ వచ్చి 12 ఏళ్లు అవుతోందట. అప్పుడే పన్నెండేళ్లు అయిందా?.. నాకు నిన్నే జరిగినట్టు అనిపిస్తోంది.. నా మైండ్‌లో ఆ మెమోరీస్ అన్నీ ఇంకా ఫ్రెష్‌గానే ఉన్నాయి.. ఇక ఈ ఏడాది నాకు ఇంకా ఎంతో ప్రత్యేకం.. చాలా ఏళ్ల తరువాత మళ్లీ నా జోన్‌కి వస్తున్నాను.. ఈ సారి హారర్ ఫాంటసీతో రాబోతోన్నాను.. రాజా సాబ్ ఓ సెలెబ్రేషన్‌లా ఉంటుందని ప్రామిస్ చేస్తున్నాను అని మారుతి ట్వీట్ వేశారు. ఇక ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ వంటి వారు నటిస్తున్న సంగతి తెలిసిందే.

## అందుకే లేట్‌గా వస్తా..



తెలుగు చిత్రసీమలో తనదైన శైలితో ప్రత్యేక గుర్తింపు పొందిన హీరో డాక్టర్ రాజశేఖర్. అందరూ డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యామని చెబుతుంటారు. అయితే రాజశేఖర్ మాత్రం డాక్టర్ చదివి మరీ యాక్టర్‌కావడం విశేషం. తమిళనాడులోని తేని జిల్లా లక్ష్మీపురంలో 1962 ఫిబ్రవరి 4న జన్మించిన ఆయన వైద్య విద్యను పూర్తి చేసి చెన్నైలో డాక్టర్‌గా ప్రాక్టీస్ చేశారు. సినిమా రంగంపై ఉన్న ఆసక్తి కారణంగా, తమిళ చిత్ర పరిశ్రమలో విలన్ పాత్రలతో సినీ జీవితాన్ని ప్రారంభించారు. అలా తెలుగు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు వేస్తు గుర్తింపు తెచ్చుకున్నారు.

'అంకుశం' చిత్రంలో పోషించిన పోలీస్ అధికార పాత్ర ఆయనకు 'యాంగ్రీ యంగ్‌మెన్' అనే బిరుదును తెచ్చిపెట్టింది. ఆ తర్వాత రాజశేఖర్‌పోలీస్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయారు. మగాడు, సూర్యుడు, శివయ్య, అన్న, సింహరాశి, మనసున్న మారాజు, ఎవడైతే నాకేంటి, గరుడ వేగ, కల్కి... చిత్రాలు ఆయన కెరీర్లో మైలురాళు_గా నిలిచిపోయాయి. 1986లో 'తలంబ్రాలు' చిత్రంలో విలన్‌గా నటించిన ఆయన ఆ సినిమా హీరోయిన్ జీవితను ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి శివానీ, శివాత్మిక అనే ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. వారు కూడా సినీ రంగంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

కొంతకాలంగా సినిమాలకు విరామం ఇచ్చినా రాజశేఖర్‌పై తెలుగు ప్రేక్షకుల అభిమానం మాత్రం అలాగే ఉండిపోయింది. మరోవైపు ఇన్నాళ్లుగా తెలుగు సినీ ఇండస్ట్రీలో కొనసాగుతున్నా తెలుగు స్పష్టంగా మాట్లాడలేకపోతూ ట్రోలింగ్‌కి గురవుతూ ఉంటారు. కొన్నిసార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలుస్తుంటారు. అయితే రాజశేఖర్ మంచి నటుడు అన్న పేరు వచ్చినా ఇండస్ట్రీలో మాత్రం ఆయనపై చాలా విమర్శలు ఉన్నాయి. షూటింగ్‌కి సరైన టైమ్‌కి రారని, చిన్న విషయాలకే నిర్మాతలతో గొడవలు పెట్టుకుంటారన్న విమర్శలు ఉన్నాయి. వీటిపై ఓ ఇంటర్వ్యూలో స్పందించిన రాజశేఖర్ తనకున్న వ్యాధి కారణంగానే షూటింగ్‌కి ఆలస్యంగా వెళ్లేవాడినని తెలిపారు.

ఇంకా ఆయన ఏమన్నారంటే.. 'షూటింగ్ 8 గంటలకి అంటే 9 గంటలకి వెళ్తా.. 9 గంటలంటే 10 గంటలకి వెళ్తా.. నాతో సినిమాలు చేసే అందరికీ ఈ విషయం తెలుసు. భరత్‌సింహా రెడ్డి టైమ్‌లో కొందరు నిర్మాతలు ఈ కారణంతోనే నాతో సినిమాలు చేయకుండా వెళ్లిపోయారని సన్నిహితులు చెప్పారు. నాకు ఒక ప్రాబ్లమ్ ఉంది కాబట్టే నేను లేట్ వస్తున్నా.. ఇష్టం ఉంటే చేయడం లేదంటే మానేయండి అని వాళ్లకి చెప్పేశా. నేను కావాలని ఏదీ చేయలేదు. కోడి రామకృష్ణ, ముత్యాల సుబ్బయ్య లాంటి టాప్ డైరెక్టర్లు నాతో పదేసి సినిమాలు, రవిరాజా పినిశెట్టి ఆరు సినిమాలు చేశారు. నేను సరిగ్గా లేకపోతే అన్ని సినిమాలు చేయగలరా.. రాత్రిళ్లు సరిగ్గా నిద్ర పట్టదు. ఉదయం లేచాక కూడా చాలా ఇబ్బందిగా ఉంటుంది. నా గురించి తెలిసిన వాళ్లు నేను ఏమన్నా పట్టించుకునేవారు కాదు. కొంతమంది మాత్రం నా గురించి ఇండస్ట్రీలో తప్పుడు ప్రచారం చేశారు' అని చెప్పుకొచ్చారు రాజశేఖర్.

## రామ్ చరణ్, త్రివిక్రమ్ ప్రాజెక్ట్.. బన్నీ వాసు సమాధానం ఇదే

త్రివిక్రమ్ తాజాగా ఏ ప్రాజెక్ట్‌ని కూడా లాక్ చేసుకోలేకపోతోన్నారు. మామూలుగా అయితే త్రివిక్రమ్, అల్లు అర్జున్ ప్రాజెక్ట్ సెట్స్ మీదకు వెళ్లాలి. కానీ త్రివిక్రమ్ పూర్తి స్క్రిప్ట్ రెడీ చేసుకోకపోవడం, కథ వండటం పూర్తి కాకపోవడంతో బన్నీ సైడ్ అయిపోయారు. ప్రస్తుతం బన్నీ, అట్లీ మూవీ సెట్స్‌పైకి వెళ్లేందుకు రెడీ అయింది.కానీ త్రివిక్రమ్ మాత్రం ఇంకా అడుగు ముందుకు వేయడం లేదు.

బన్నీ వాసు తన వారి కోసం బన్నీ వాస్ వర్క్స్ (బీవీ వర్క్స్) అని కొత్త ప్రొడక్షన్ కంపెనీని స్టార్ట్ చేయనున్నారట. గీతా ఆర్ట్స్, జీఏ2 ఎప్పటికీ తన ప్రియారిటీ అని, కాకపోతే అందులో చేయలేని ప్రాజెక్టుల్ని, తన ఫ్రెండ్స్ కోసం చేసే సాయాన్ని మాత్రం బీవీ వర్క్స్ బ్యానర్ మీద చేస్తారట. అల్లు అరవింద్ తన లాంటి వారిని తయారు చేశారని, ఇప్పుడు తన లాంటి వారిని తాను తయారు చేస్తానని బన్నీ వాసు తెలిపారు. ఇక గీతా ఆర్ట్స్ నుంచి ఇంకో నాలుగు నెలల్లో అందరినీ సర్‌ప్రైజ్ చేసే ప్రాజెక్ట్ ఒకటి రానుందని ఊరించారు బన్నీ వాసు.


ఆ క్రేజీ ప్రాజెక్ట్ బన్నీ త్రివిక్రమ్ కాంబోనా? అని అడిగితే.. అది కూడా.. దాంతో పాటు ఇంకోటి కూడా ఉంటుందని బన్నీ వాసు మరింత ఊరించారు. అయితే బన్నీ, త్రివిక్రమ్ సినిమా ఇప్పట్లో ఉండదట కదా? అని అడిగారు. ఆ ప్రశ్నకు బన్నీ వాసు వివరంగా సమాధానం ఇచ్చారు. బన్నీ, త్రివిక్రమ్ మధ్య మంచి బాండింగ్, అండర్ స్టాండింగ్ ఉందని, వారిద్దరూ ఎప్పుడు రెడీ అంటే అప్పుడు ఆ ప్రాజెక్ట్ ఉంటుందని ఆయన అన్నారు.



ప్రస్తుతం రామ్ చరణ్, త్రివిక్రమ్ ప్రాజెక్ట్ గురించి ఎక్కువగా చర్చలు నడుస్తున్నాయి. వెంకీ మామతో ఆల్రెడీ త్రివిక్రమ్ ఓ ప్రాజెక్ట్ లాక్ చేసుకున్నారని, రామ్ చరణ్‌తోనూ సినిమా చేస్తారని గాసిప్స్ వినిపిస్తున్నాయి. రామ్ చరణ్‌తో త్రివిక్రమ్ ప్రాజెక్ట్ ఉంటుందా? ఆ విషయం మీ వరకు వచ్చిందా? అని బన్నీ వాసుని అడిగారు. ఆ ప్రాజెక్ట్ గురించి తెలీదని, త్రివిక్రమ్ అయితే ఎప్పుడూ చెప్పలేదని అన్నారు. అసలు ఆ టాపిక్స్ వద్దండి.. చాలా సెన్సిటివ్ అవన్నీ ఎందుకు.. అని టాపిక్ డైవర్ట్ చేసేశారు బన్నీ వాసు.

ప్రస్తుతం బన్నీ అయితే అట్లీతో మూవీని శరవేగంగా పూర్తి చేసేందుకు సిద్దంగా ఉన్నారు. రీసెంట్‌గానే ఈ ప్రాజెక్ట్‌లోకి దీపిక పదుకొణెని తీసుకున్నట్టుగా ప్రకటిస్తూ వీడియోని కూడా వదిలారు. బన్నీ వాసు అయితే ఇప్పుడు తన స్నేహితులు, తనకు తెలిసిన వాళ్లు తీసే చిత్రాలు సపోర్టివ్‌గా నిలబడాలని ఫిక్స్ అయ్యారు. అందుకే బీవీ వర్క్స్ పేరిట ఇకపై కాన్సెప్ట్, కంటెంట్ బేస్డ్ చిన్న చిత్రాల్ని తీసుకు రావాలని చూస్తున్నారట. తండేల్ తరువాత చాలా వరకు కథలు వినడం ప్రారంభించారట. కథలు వినడానికి సపరేట్‌గా తనక_ంటూ ఓ టీంను పెట్టుకుంటున్నానని బన్నీ వాసు తెలిపారు.

## 'అఖండ 2' వచ్చేస్తోంది



గాడ్ ఆఫ్ మాసెస్ బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోలో వస్తోన్న 'అఖండ 2'పై తాజాగా ఆసక్తికర అప్డేట్ వచ్చింది. చిత్ర బృందం ప్రకటించిన ప్రకారం... జూన్ 9 సోమవారం సాయంత్రం 6.03 గంటలకు టీజర్‌ను విడుదల చేయనున్నారు. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ సినిమాను దసరా కానుకగా సెప్టెంబర్ 5న రిలీజ్ చేయాలన్న ప్లాన్ ఉన్నా, వాయిదా వార్తలతో ఫ్యాన్స్ నిరుత్సాహం చెందుతున్నారు. అయితే టీజర్ అప్‌డేట్‌తో మళ్లీ ఉత్సాహం పెరిగింది. బోయపాటి శ్రీను ఆధ్యాత్మికత, యాక్షన్ మిక్స్‌తో మాస్ ట్రీట్‌కి ప్లాన్ చేస్తుండగా, తమన్ సంగీతం మరో హైలైట్ కానుంది.

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, ఊరమాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్లో వస్తోన్న తాజా చిత్రం 'అఖండ 2'. వీరిద్దరి కాంబినేషన్లో ఇప్పటివరకు వచ్చిన సింహ, లెజెండ్, అఖండ చిత్రాలు ఒకదానికి మించి మరొకటి సక్సెస్ కాగా... 'అఖండ'కి సీక్వెల్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. 'అఖండ 2'ని 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంటతో కలిసి బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని దసరా కానుకగా సెప్టెంబర్ '5న రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అఫిషియల్‌గా ప్రకటించగా... వాయిదా పడే అవకాశాలున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇందులో ఆధ్యాత్మిక అంశాలతో పాటు హై యాక్షన్ సీన్స్ ఉండేలా బోయపాటి గట్టిగానే ప్లాన్ వేస్తున్నాడు.

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో కీలక సన్నివేశాల చిత్రీకరణలో 'అఖండ 2' షూటింగ్ ప్రారంభం కాగా.. చాలా ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంది. తాజాగా జార్జియాలో కూడా ఓ షెడ్యూల్ కంప్లీట్ అయినట్లు సమాచారం. అయితే చాలాకాలంగా 'అఖండ 2' నుంచి ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో బాలయ్య ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. పైగా దసరా రావాల్సిన సినిమా వాయిదా పడనుందన్న వార్తలు మరింత బాధ కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఫ్యాన్స్‌కి అదిరిపోయే న్యూస్ చెప్పారు మేకర్స్. నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈ మూవీ టీజర్‌ని సోమవారం ( జూన్ 9) సాయంత్రం 06.03 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ న్యూస్‌తో బాలయ్య ఫ్యాన్స్ ఖుషీ అయిపోతున్నారు.

అసలే బాలయ్య పుట్టినరోజంటేనే ఫ్యాన్స్‌కి పూనకాలు వచ్చేస్తాయి. 'అఖండ 2' టీజర్‌ని రిలీజ్ చేయడానికి ఇంతకుముంది సమయం ఏముంటుంది అని అనుకున్నారేమో మేకర్స్.. వెంటనే అఫిఫియల్‌గా ప్రకటించేశారు. మరోవైపు బాలకృష్ణ తన 111వ చిత్రానికి సిద్ధమయ్యారు. ఆయన పుట్టినరోజు సందర్బంగి కొత్త సినిమాలు వెల్లడించారు.వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్ర వివరాలను గోపీచంద్ మలినేని ట్వీట్ చేశార. "గాడ్ ఆఫ్ మాసెస్ ఈజ్ బ్యాక్.. ఈసారి మా గర్జన మరింత గట్టిగా ఉంటుంది. బాలకృష్ణతో కలిసి మరోసారి వర్క్ చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఇది చరిత్రలో నిలిచిపోయే చిత్రం కానుంది" అని పేర్కొన్నారు.


## ఈ వయసులో గోడ దూకాల్సిన పరిస్థితి?

ప్రస్తుతం ప్రభాస్, హను రాఘవపూడి సినిమా షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతున్న సంగతి తెలిసిందే. గత కొన్ని రోజులుగా షూటింగ్‌కు గ్యాప్ ఇచ్చిన సంగతి తెలిసిందే. సమ్మర్ వెకేషన్‌ను ప్రభాస్ తాజాగానే ఇండియాకు వచ్చారు. ఆ వెంటనే ఇలా హను రాఘవపూడి సినిమాకు డేట్లు ఇచ్చారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ కోసం అనుపమ్ ఖేర్ చాలానే కష్టపడాల్సి వచ్చింది. షూటింగ్ స్పాట్‌కి చేరుకోవడం కోసం గోడ దూకాల్సి వచ్చింది.

బాలీవుడ్ ప్రముఖ నటుడు అనుపమ్ ఖేర్ ఈ వయసులో ఓ గోడ దూకాల్సి వచ్చింది. ప్రభాస్ హను రాఘవపూడి సినిమా కోసం హైదరాబాద్‌కు వచ్చారీయన. ఇక రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతున్న షూటింగ్ కోసం అనుపమ్ ఖేర్ వెళ్లారు. కానీ డ్రైవర్ దారి తప్పడంతో వేరే చోటకు వెళ్లి ఆగింది కారు. కానీ అవతలి పక్కనే షూటింగ్ స్పాట్ ఉండట. మళ్లీ కారులో వెను దిరిగి వెళ్తే మరింత ఆలస్యం అవుతుందని, అలానే గోడను దూకి సెట్స్‌కి వెళ్లారట.

ప్రభాస్ ప్రస్తుతం ఎక్కువగా హను రాఘవపూడి ప్రాజెక్ట్ మీదే కాన్ఫిడెంట్‌గా ఉన్నట్టు కనిపిస్తుంది. చివరగా కమిట్ అయిన ఈ చిత్రం కోసమే ప్రభాస్ ముందుగా డేట్లు ఇచ్చారు. ఎప్పుడో ప్రాజెక్ట్ కన్ఫామ్ అయినా కూడా స్పిరిట్‌కి ఇంకా మోక్షం కల్పిడం లేదు ప్రభాస్. ఇక రాజా సాబ్ సంగతి అయితే చెప్పాల్సిన పని లేదు. సలార్ 2 అయితే ఉంటుందో లేదో కూడా తెలియని పరిస్థితి. ఇప్పుడు హను ప్రాజెక్ట్ మీదే ప్రభాస్ ఎక్కువగా ఇంట్రెస్ట్ అయితే చూపిస్తున్నారనిపిస్తోంది.

రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన ఈ సెట్‌లో ఈ మూవీ షూటింగ్ జరుగుతోంది. అక్కడికి వెళ్లేందుకు అనుపమ్ అవస్థలు పడ్డారు. డ్రైవర్ చేసిన పనికి అనుపమ్ ఖేర్ గోడ దూకాల్సి వచ్చింది. ఇక రూట్ తప్పుగా చూపించడం, తప్పుడు దారిలో వెళ్లడంతోనే ఇలా వేరే చోటకు వెళ్లి



ఆగిపోయారని అర్థం అవుతోంది. ఇక టైగర్ నాగేశ్వరరావు చిత్రంలోనూ అనుపమ్ ఖేర్ ముఖ్య పాత్రను పోషించారు. అందులోనూ ఆయన కారెక్టర్‌కు మంచి ప్రశంసలు దక్కాయి. ఇక ప్రభాస్ హను ప్రాజెక్ట్ ఫౌజీ (టైటిల్ ఇంకా ఖరారు కాలేదు)లో అనుపమ్ ఖేర్‌కు ఎలాంటి పాత్ర దక్కిందో చూడాలి.రెండో ప్రపంచ యుద్ధం కాలం నాటి కథతో హను రాఘవపూడి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్టుగా సమాచారం. యుద్ధం, ప్రేమ అనే కాన్సెప్టుతో ఈ మూవీని ఓ కల్పిత కథతో గ్రాండియర్‌గా తెరకెక్కిస్తున్నారు హను రాఘవపూడి. సీతారామం తరువాత హను రాఘవపూడి ఇమేజ్ పెరిగిన సంగతి తెలిసిందే. ఇక ప్రభాస్ లాంటి స్టార్‌తో హను ఇంకెలాంటి వండర్స్ క్రియేట్ చేస్తారో చూడాలి మరి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,